తెలంగాణ
# తెలుగు వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక
కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656




సంపుటి :02, సంచిక : 353 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఏప్రిల్ 01, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ వివాదం



## - విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,31(తెలుగు - వెలుగు):** హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియాన్ని వదిలిపెట్టే అవకాశం ఉందని కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇకపోతే ఈ విషయంపై తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై సీఎంఓ కార్యాలయం అధికారులు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో ఐఈఆ బెదిరించిందో లేదో అనే అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ అంశాన్ని విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. అయితే, ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు వివరాలు 2లో



# ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

- తీరప్రాంత జీవజాలానికి ముప్పు
- ప్రధానికి రాసిన లేఖను విడుదల చేసి రాహుల్

**న్యూఢిల్లీ,31(తెలుగు - వెలుగు):** కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్ కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుంది. వివరాలు 2లో

# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

- దారిద్ర్యరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి
- హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**సిమ్లా,31(తెలుగు - వెలుగు):** ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్య్రరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి



నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల వివరాలు 2లో

## ముస్లింలకు కేసీఆర్ రంజాన్ శుభాకాంక్షలు



## ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం



ఆ భూములతో సెంట్రల్ వర్సిటీకి

## సంబంధం లేదు

- మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థన





# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

## - కాకినాడ పోర్టు వద్ద జెండా ఊపిన ఉత్తమ్

**కాకినాడ,31(తెలుగు - వెలుగు):**కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యంవెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు.. లోడింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,31(తెలుగు - వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజే శారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ వివరాలు 2లో

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

- కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
- విద్యార్థుల పోరాటం అభినందనీయం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**హైదరాబాద్,31(తెలుగు వెలుగు):** హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం వివరాలు 2లో



# బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

## - ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్

**హైదరాబాద్,31(తెలుగు - వెలుగు):** కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు వివరాలు 2లో

తెలంగాణ తెలుగు వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక

## ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నా యి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచను న్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపో యింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవ ని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

## ముస్లింలకు కేసీఆర్ రంజాన్ శుభాకాంక్షలు



హైదరాబాద్, **మార్చి31(తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ అధినేత కేసీఆం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గంగాజమున తెహజీబ్‌కు తెలంగాణ నిలయమన్నారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీల అభివృద్ధికి విశేష కృషి చేశామని తెలిపారు. మత సామరస్యం, లౌకికవాద పాలనతోనే శాంతిభద్రతలు నెలకొంటాయని చెప్పారు. అభివృద్ధికి సామాజిక ప్రశాంతత కీలకమని వెల్లడించారు. బీఆర్ఎస్ విధానాలను కొనసాగిస్తే మరింత ప్రగతి సాధ్యమని తెలిపారు.

## బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.

## ఈనెల 14న పబ్లిక్ హాలిడే

హైదరాబాద్, **మార్చి31(తెలుగు - వెలుగు):**డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రాజ్యాంగ నిర్మాత, సమాజంలో సమానత్వం కోసం కొత్త శకాన్ని స్థాపించిన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటినట్లు తన ఖాతాలో పోస్ట్ చేశారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ అంకిత భావం గుర్తించాలని ఆయన అన్నారు. దేశ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రదాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. కాగా అంబేద్కర్‌పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఇటీవల తీవ్ర ఘర్షణ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవు దినంగా పాటించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. కాగా డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించారు. నవ భారతాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దళిత ప్రజల మనుగడ కోసం ఆయన ఏకంగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశ చరిత్రలో నూతన శకం రూపొందించారు.



## హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ వివాదం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామని సీఎం రేవంత్ హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ టికెట్లు, పాస్‌ల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్‌ఆర్‌హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్ సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది.ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10శాతం కాంప్లిమెంటరీ టికెట్లు- కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు- కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థం 30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు- కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్-3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్‌సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి హెచ్‌సీఏకు ఒప్పందం ప్రకారం 10శాతం ఉచిత టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హెచ్‌సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది, ఆ బాక్స్ సామర్థం 30కి తగ్గిందని చెప్పి, అదనం గా మరో 20 టిక్కెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చిద్దాం అని ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు సూచించగా.. ఒక మ్యాచ్ సందర్భంగా హెచ్‌సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. చివరకు 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్‌సీఏ ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్‌ఆర్‌హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఈ లేఖలో గత రెండు సంవత్సరాలుగా హెచ్‌సీఏ పాసులు ఇచ్చినా సరే.. అదనంగా మరికొన్నిపాసులు ఇవ్వాలని వేధిస్తోందని ఆరో పించారు. ఉప్పల్ స్టేడియంలో ఆడడం ఇష్టం లేకుండా హెచ్‌సీఏ ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తోందని.. ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో చర్చించి మరొక హోమ్ గ్రౌండ్ కోసం ఆలోచించాల్సి రావొచ్చని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై హెచ్‌సీఏ వెంటనే స్పందించింది. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం అధికారిక ఇమెయిల్ ద్వారా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హెచ్‌సీఏ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఈ రకమైన ప్రచారం చేస్తున్నారని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం తెలిపింది. సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో ప్రచారమ వుతున్న వార్తల్లో వాస్తవం లేదని అధికారులు అంటున్నారు. ఒకవేళ నిజంగానే ఈమొయిల్స్ వచ్చుంటే.. ఆ సమాచారం హెచ్‌సీఏ లేదా ఎస్‌ఆర్‌హెచ్ అధికారిక ఈమొయిల్స్ నుంచి కాకుండా గుర్తు తెలియని ఈమొయిల్స్ నుంచి లీక్ చేయడం వెనుకున్న కుట్ర ఏంటి?. హెచ్‌సీఏ-ఎస్‌ఆర్‌హెచ్ ప్రతిష్టను తీసేందుకు కొందరు పనిగట్టు-కొని చేస్తున్న దుష్ప్రచారమని అన్నారు. ఈ -మొయిల్స్ నకిలీవా, నిజమైనవా? తెలుసుకోవడానికి ఎస్‌ఆర్‌హెచ్ నుంచి కూడా మీడియా స్పష్టమైన వివరణ తీసుకోవాలని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.

## ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్‌కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించకుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ??ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్‌షోర్ బ్లాక్‌లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు. అలాగే ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల ముఖ్యంగా కొల్లంలో వినాశకరమైన ప్రభావం చూపుతుందని కేరళ విశ్వవిద్యాలయం లోని అక్వాటిక్ బయాలజీ మరియు ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్) నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైందని రాహుల్ పేర్కొన్నారు. కేరళలో 11 లక్షల మందికిపైగా ప్రజలు చేపల వేటపై ఆధారపడు తున్నారు. ఈ మైనింగ్ వల్ల వారి జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ మైనింగ్ వల్ల ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని అంచనా వేయకుండానే ఉద్దేశపూర్వకంగానే మోడీ ప్రభుత్వం ప్రయివేటు-కి అప్పగించడం ఆందోళకరం అని ఆయన లేఖలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు- టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని రాహుల్ లేఖలో పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

**● ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం**



**రాయ్‌పూర్,31(తెలుగు - వెలుగు):** సోమ వారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు- వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

## హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

లేదని నిలదీ శారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఅ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటిక ప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ భూములతో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేదు

**● మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థన**



హైదరాబాద్, **మార్చి31(తెలుగు - వెలుగు):** సెంట్రల్ యూనివర్సిటీ భూములపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హెచ్‌సియూకి పక్కనే ఆనుకుని ఉన్న ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రైవేట్ సంస్థలకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయ పోరాటం చేసి తిరిగి తెలంగాణ ప్రభుత్వం దక్కించుకుందని తెలిపారు. భూముల వేలం, అక్కడ చేపట్టబోయే అభివృద్ధి పనులతో యూనివర్సిటీకి ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. అభివృద్ధికి పనులకు ఇచ్చిన భూమిలో చెరువు లేదని స్పష్టం చేశారు. అవసరం అయితే మరోసారి హెచ్‌సియూ భూములపై ప్రభుత్వం పున: పరిశీలన చేస్తుందని హామీ ఇచ్చారు. యూనివర్సిటీ భూములను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టు-బడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- లో భూములు చదును చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆదివారం రాత్రి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అయితే అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా భారీ భద్రతను ఏర్పాటు- చేశారు. యూనివర్సిటీ- పరిధిలోని 400 ఎకరాలను బుల్డోజర్లతో చదును చేసేందుకు ప్రయత్నించడంతో విద్యార్థి సంఘాలు అడ్డుకునేందుకు ప్రయత్నించాయి. వెంటనే పనులను ఆపాలని అక్కడే బైఠాయించి నిరసన తెలుపగా వారికి పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట చోటు-చేసుకుంది.

## దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి కోరిన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**



హైదరాబాద్, **మార్చి31(తెలుగు - వెలుగు):** తెలంగాణలో 42% బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పి అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి ఢిల్లీకి పంపించిందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి పేర్కొన్నారు. ఈ అంశం రాష్ట్రానికి పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పార్టీ కార్యాలయంలో కలిసి రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకొని దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అందుకు కేంద్ర మంత్రిగా రిజర్వేషన్లపై ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి వేశారు. కిషన్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి రిజర్వేషన్లు అంశంపైనే చర్చ జరుగుతుందని న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వేముల వెంకటేష్, జాజుల లింగం గౌడ్, శేఖర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వీర్రాఘవరెడ్డి కి "రెడ్డి సంఘం" శుభాకాంక్షలు





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రావులపాలెం సి ఆర్ సి క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికైన కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రావులపాలెంలో వీర్రాఘవరెడ్డికి జరిగిన సన్మాన సభకు అనపర్తి, పరిసర ప్రాంతాల నుండి వెళ్ళి శుభాకాంక్షలు తెలిపినట్టు కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి,యువజన సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి, యువజన కార్యదర్శి, జి కలికి రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త పడాల నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, గౌరవ సలహాదారు తాడి సత్తిరెడ్డి, హెల్త్ కన్వీనర్ గొలుగూరి సూర్యనారాయణ రెడ్డి,వెలగల రామ్ గోపాల్ రెడ్డి,పడాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్తెమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం పెదపూడి మండలం కరకుదురులో శ్రీ సత్తెమ్మ తల్లి నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా మండలంలోని కరకుదురులో శ్రీ సీతారాముల ఆలయంలో శ్రీ సీతారాముల సప్తహం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి స్వామివారిని దర్శించుకుని పండితుల ఆశీర్వచనాలు పొందారు.పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# ఈద్ వేళ చేతికి నల్ల రిబ్బన్ ధరించి ముస్లింల నిరసన



**ఏర్గట్ల: ( తెలుగు వెలుగు..):** మండలములోని నాగేంద్ర నగర్, గుమ్మిర్యాల్ గ్రామాల ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ పండుగను ఘనంగా నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ముస్లింలు తమ చేతికి నల్ల రిబ్బన్ కట్టుకుని నమాజు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు 2024 పార్లమెంటులో ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో బిల్లును అడ్డుకోవాలని, అది ఆమోదం పొందితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బిల్లును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.



# ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని పి. ఎం. ఆర్ గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం పురోహితులు శ్రీ మహేశ్వర్ అర్చకుల వారిచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. ముందుగా పులిమామిడి రాజు తెలుగు నూతన సంవత్సర సందర్భంగా వినాకునికి ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పులిమామిడి రాజు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి విశ్వసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సంవత్సరం దేశ ప్రజలందరికి అంతా శుభమే జరుగుతుందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పులిమామిడి రాజు ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు, ఉషా కిరణ్ యూత్ సభ్యులు మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి హాస్టల్ గడ్డ ఈద్గాను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ..





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి హాస్టల్ ఈద్గాను సందర్శించిన, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్. ఈ సందర్భంగా ఈద్గా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు ఎస్పీ పరిశీలించారు. ఈ విజిటింగ్ నందు ఎస్పీ వెంబడి సంగారెడీ డియస్పీ సత్తయ్య గౌడ్, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది వున్నారు.

# జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా యస్.పి. శ్రీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్. ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో మాదిరి ప్రిథ్వీరాజ్

**- పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు.**





రంజాన్ మాసంలో నెల రోజుల పాటు నిష్టాభక్తితో ఉపవాస దీక్షలు పాటించి, ఈద్ ఉల్ ఫితర్‌ను ఆనందంగా జరుపుకుంటున్న సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, ఆయన అలయ్ బలాయ్ అందించి, సోదరభావాన్ని పెంపొందించేందుకు తాను ఎల్లప్పుడూ తోడుంటానని పేర్కొన్నారు. అలాగే, ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు పాటించిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు అల్లాహ్ చేరుకోవాలని, సమాజంలో శాంతి, ఐక్యత ప్రబలాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా అందరికీ మాదిరి ప్రిథ్వీరాజ్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శోభాయాత్ర



**ఏర్గట్ల .. మండలం(తెలుగు వెలుగు):** మండలంలోని భట్టాపూర్ గిరిజన తండాలో తాండవాసులు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మాలదారులు సేవలల్ మహారాజ్ శోబయాత్రను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. తమ ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మాల వేసుకుని నలభై ఒక్క రోజులు భక్తిశ్రద్ధలతో జగదాంబ మాతను, సేవాలాల్ మహారాజును పూజించడం, భోగ్ బండారు నిర్వహించడంతో పాటు సేవాలాల్ మహారాజ్ శోబయాత్రను డప్పు వాయిద్యలతో గ్రామంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్, భూక్య శివ, భూక్య హరి సింగ్, మాలవత్ రాజేష్ నాయక్, సతీష్ నాయక్,నితిన్ నాయక్, జీవన్ నాయక్,అనిల్ నాయక్,దేవేందర్ నాయక్, మాలవతు రవి నాయక్, భుక్య తిరుపతి నాయక్, తాండవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో ఘనంగా అల్లమా ప్రభు జయంతి, ఉగాది వేడుకలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** స్థానిక బసవేశ్వర మందిరంలో వీరశైవ లింగాత్ సమాజం వారి ఆధ్వర్యంలో అల్లమా ప్రభు జయంతి, ఉగాది వేడుకలు వేడుకలు నిర్వహించారు , అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ అల్లమా ప్రభు మహా శివ భక్తుడని కొనియాడారు, అందరికీ ఈ నూతన తెలుగు సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశం,వీరు,వైద్యనాథ్,నర్సింలు,నాగు, మరియు మహిళా సభ్యులు అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ,శశికళ, శిరీష, పల్లవి ,సంధ్యా ,రమా ,స్వాతి, సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి, లలిత సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్..

- నేరానికి వినియోగించిన స్కూటీ, రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం..
- వివరాలు వెల్లడించిన: జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్. గారు మాట్లాడుతూ.. ఫిర్యాదిరాలు/బాదితురాలు ద్వారా తెలినది ఏమనగా తేది: 24.03.2025 నాడు సొంత పనిమీద సంగారెడ్డి పట్టణానికి వెచ్చి, అనంతరం తిరిగి వారి ఆటోలో ఇంటికి వెళ్లుతుండగా తేదీ: 25.3.2025, సమయం అందాజ 01:00 గంటల సమయంలో సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో గల మామిడిపల్లి చౌరస్తా వద్ద ఫిర్యాది భర్త మూత్ర విసర్జనకై ఆటోను ఆపగా, అదే సమయంలో తెలుపు రంగు గల స్కూటీపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు, ఫిర్యాది భర్తను కొట్టి, బాదితురాలిని స్కూటీపై నాందేడ్ హైవే పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు గుండా నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకొని వెళ్ళి, ఇద్దరు వ్యక్తులు ఆమెపై బలవంతంగా అత్యాచారం చేశారని, సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ నందు ధరఖాస్తు చేయగా.. క్రైమ్. నెం: 172/2025, సెక్షన్. 351(2), 118(1), 70(1), 309(2) బిఎన్ఎస్, (506,324,376-డి,390 ఐపిసి) ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించనైనది. దర్యాప్తులో తెలినది తేది:25.03.2025 మధ్యరాత్రి బీర్లు మరియు ఒక వాటర్ బాటిల్ తీసుకొని, మామిడిపల్లి శివారు నాందేడ్ హైవే బ్రిడ్జ్ వద్ద బీర్లు తాగుతుండగా సమయము అందాజ 1:30 గం,,లకు దర్గా సమీపంలో ఒక ఆడ మనిషి ఒంటరిగా కనిపించింది, మద్యం మత్తులో ఆమెను చూసి రేప్ చేయాలనుకొని ఆమె దగ్గరికి వెళ్ళగా అంతలో ఒక మగ వ్యక్తి ఎవ్వరూ మీరు అని అడగగా అతనిని చేతులతో కొట్టగా స్పృహ తప్పి పడిపోగా, ఆమెను బలవంతంగా స్కూటి పై ఎక్కించుకొని, సర్విస్ రోడ్డు పక్కన పొదల మాటుకు నిర్మానుష్య ప్రదేశానికి తీసుకొని వెళ్ళి, పై ఇద్దరు వ్యక్తులు పలు మార్లు రేప్ చేసి, ఆమెను వివస్త్రను చేసి, హింసించినట్లు తెలిసింది. పై ఇద్దరు వ్యక్తులను ఈ రోజు తేది: 31.03.2025 నాడు ఉదయం 7 గంటలకు వారి ఇంటివద్ద అదుపులోనికి తీసుకోవడం జరిగిందని, నేరానికి వినియోగించిన స్కూటీ, 2-సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని, రిమాండుకు తరలించడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి మహిళలు ఒంటరిగా ఉన్న సమయంలో మీ చుట్టూ ఎవరైయన అనుమానస్పదంగా కనిపించిన వెంటనే 100 డైల్ చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.



## హిమాంనగర్ మల్లన్న జాతరలో కోలన్ బల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





**జిన్నారం:** ఈరోజు జిన్నారం మండలం సోలాకపల్లి గ్రామ పంచాయతీ హిమాంనగర్ లో మల్లన్న జాతర లో పాల్గొన్నారు పటాన్చెరు బి ఆర్ స్ పార్టీ నాయకులు కోలన్ బల్ రెడ్డి గారు మెట్టు కుమార్ యాదవ్ వారిని ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానిచ్చారు. మాణిక్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి గారు, శివరాజ్ గారు, జనార్దన్ గారు, ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్,కృష్ణ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, అది రామకృష్ణ, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి,నారాయణ, మహేష్ యాదవ్,గొల్ల కృష్ణ, గణేష్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ పద్మావతి సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం..





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 31:** పెద్ద శంకరంపేట మండలం బుజరంపల్లి గ్రామంలో ఉగాది ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ పద్మావతి సహిత లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం కన్నుల పండుగ జరిగింది.. కళ్యాణం సందర్భంగా స్వామివారికి పేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సుప్రభాత సేవ అభిషేకం అలంకరణ విశేష పూజ నిర్వహిఒచారు.. స్వామివారి కల్యాణానంతరం గ్రామ పురవీధుల గుండా ఉత్సవమూర్తులను పల్లకి సేవ నిర్వహించి భజన కీర్తనలు పాడారు.. స్వామివారి కళ్యాణాన్ని తిలకించడానికి చుట్టుపక్క గ్రామాల ప్రజలతోపాటు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ అర్చకులు గురురాజ్ .. నాగరాజు పతులు ఆలయ కమిటీ అధ్యక్షుడు జగన్నాథ్ రావు.. కోశాధికారి కాశీనాథ్ గౌడ్.. ర్యకంచెర్ల విఠల్ తుకారాం..నారాయణ .. జైపాల్ గౌడ్ .. గొల్ల సాయిలు.. తదితరులు పాల్గొన్నారు.ద

## శ్రీరామ నవమి వేడుకలకు రావలసిందిగా ఈటల రాజేందర్‌ను ఆహ్వానించిన ఈవో, బిజెపి నేత చేదురుమల్లి శ్రీనివాస్ గౌడ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఏప్రిల్ 6వ తేదీన కూకట్ పల్లీ లోని శ్రీ సీత రామచంద్రస్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున నిర్వహించే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరుతూ ఆలయ ఈవో అంజయ్య మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నివాసానికి బిజెపి రాష్ట్ర నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వెళ్లి ఆహ్వానించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ చారి, పవన్ చారీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ ఏపీ భవన్లో రూపిక నృత్య ప్రదర్శన

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది వేడుకను న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ భవన్ లో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి ఎంపిక చేసిన మొత్తం 35 మంది



కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నుండి నర్తకి చాత్రాతి రూపికను ఎంపిక చేయడం ఎంతో గర్వకారణమని రెడ్డి సురేష్ శర్మ అన్నారు. రెడ్డి సురేష్ శర్మ తన అభినందనలు తెలిపి రూపిక ఎన్నో ప్రదర్శనలు రాష్ట్ర, జాతీయస్థాయిలో ఇచ్చి నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మక ఉగాది పుష్కర అవార్డు అవార్డును లావు అగర్వాల్ (రెసిడెంట్ కమిషనర్, ఐఏఎస్) చేతుల మీదగా తీసుకోవడం ఎంతో ఆనందకరమని అన్నారు.

## సోదరభావంతో రంజాన్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయం...

● కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సోదర భావంతో రంజాన్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమనీ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటగా వై .సలీం యూత్ కాంగ్రెస్ మూసాపేట్, ఎండి బషీర్ హబీబ్ నగర్, సయ్యద్ చున్ను పాష మూసాపేట్, మోయినుద్దిన్ డివిజన్ ప్రెసిడెంట్ అల్లాపూర్, ఎండి షఫీ సఫ్దర్ నగర్, ఎండి వాజిద్ పాషా రామారావు నగర్ మూసాపేట్ డివిజన్ పైన పేర్కొన్న వారి ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, ప్రతాప్ రెడ్డి, సతీష్ గౌడ్, కృష్ణ రాజ్పుత్, యుగేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పర్వదినం సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉగాది పండుగ సందర్భంగా, నల్లగండ్ల ప్రాంతంలోని అనాథ పిల్లలకు సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది ప్రత్యేక పచ్చడి, మజ్జిగ, నీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనీవెల్ టెక్నాలజీ సొల్యూషన్స్, ఎక్స్‌పోర్ట్ కంప్లైయన్స్ లాజిస్టిక్స్ మేనేజర్ బిక్కన్నవర్ వినోద్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూపిల్లలందరికీ, నూతన సంవత్సర శుభాకాంక్షలు, దీవెనలు మరియు ఆశీస్సులు తెలియజేసినారు.అలాగే, ఈ సంవత్సరం, పిల్లలందరూ బాగా చదువు కోవాలని, మంచి అభివృద్ధిలోకి రావాలని, సంపూర్ణ ఆరోగ్యంతోను, సంతోషాన్ని ఎల్లప్పుడూ కలిగి ఉండాలని, ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్‌చార్జిలు అరవింద్, రమా దేవి, శ్రీధర్ మరియు ట్రస్ట్ సభ్యులు వసంత్, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొని ప్రార్థనలు చేసిన టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రంజాన్ శుభ సందర్భంగా ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కూకట్పల్లి నియోజకవర్గంలో మూసాపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, అల్లపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్ పిలుపుమేరకు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డిలు రంజాన్ వేడుకల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఓబీసీ సెల్ చైర్మన్ తూము వినయ్,డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, సుంకన్న, దేవ సహాయం రవి, మస్తాన్ రెడ్డి, బాలరాజు, నరసింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్, శేఖర్, కొమ్ము బాబురావు, శ్రీధర్ చారి,రామకృష్ణ రెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ యల్లమ్మ బండ లోని ఈద్గా మైదానం వద్దా నమాజ్ ప్రార్థనలలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. నమాజ్ ప్రార్థనల అనంతరం ఎర్రబెల్లి సతీష్ రావు ప్రసంగిస్తూఈ రంజాన్ మాసాన్ని భక్తి, శ్రద్ధ, ఉపవాస దీక్షలతో పూర్తి చేసుకున్న ముస్లిం సోదర సోదరీమణులు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ అందరికీ ప్రత్యేకమైన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈద్గా ప్రెసిడెంట్ సమ్మాద్, సెక్రటెరి షోకత్ అలీ మున్నా, కాజ మియా, షేక్ కాజా, ఎండీ గౌస్, షఫీ, ఇస్మాయిల్ గార్లు మరియు మైనారిటీ మత పెద్దలు, ముస్లిమ్ సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కూకట్పల్లిలో రంజాన్ వేడుకల్లో పాల్గొని ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...









**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రంజాన్ పర్వదినం సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం వివిధ ప్రాంతాల్లో రంజాన్ ప్రార్ధనలో పాల్గొన్నారు. ముందుగా కేపిహెచ్బి డివిజన్ 7వ ఫేస్ ఈద్గా వద్దా ప్రార్ధనలు చేశారు. అనంతరం ఫతేనగర్ డివిజన్లోని అబ్దుల్ మాలిక్ నివాసం నందు ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో పాల్గొని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబియ గౌసుద్దీన్ నివాసము వద్ద రంజాన్ ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం ఈ ప్రార్ధనలో పాల్గొని అల్లా కృపకి పాత్రులవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అలాగే ప్రతి ఒక్కరు కూడా ఆ అల్లా దయతో వారు జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకొని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ , ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కంగ్టి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలురే మహానంద





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 31:** రంజాన్ మాసంలో నెల రోజుల పాటు నిష్ఠాభక్తితో ఉపవాస దీక్షలు పాటించి, ఈద్ ఉల్ ఫితర్‌ను ఆనందంగా జరుపుకుంటున్న సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం ,కంగ్టి మండల కేంద్రంలోని మహిళా సోదరి మణులకు అలురే మహానంద రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా,ఆమె అలయ్ బలాయ్ అందించి, సోదరిభావాన్ని పెంపొందించేందుకు తాను ఎల్లప్పుడూ తోడుంటానని పేర్కొన్నారు. అలాగే, ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు సోదరీమణులు పాటించిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు అల్లాహ్ చేరుకోవాలని, సమాజంలో శాంతి, ఐక్యత ప్రబలాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా అలురే మహానంద మండలంలోని ముస్లిం సోదరులు, సోదరిమణులందరికి హృదయ పూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## మనిషిలోని ద్వేష భావాన్ని, ఆధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్ ...

● టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదర సొదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని కోరుకుంటు స్వీట్లు తినిపించి ఇచ్చిన కుటుంబ ఆతిథ్య విందులో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, ఈ రోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు, ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామరస్యం వెల్లువిరుస్తు ఉంటాయాన్ని, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ జమీర్ సహాబ్, నరసింహ యాదవ్, సుంకన్న, కలికోట బాలరాజ్, కలికోట మహేష్, శ్రీకాంత్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, అంజి రెడ్డి, మస్తాన్ రెడ్డి, నజీర్, కొమ్ము బాబు, శ్రీధర్, శేషగిరి, కళ్యాణ్, పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక

మంగళవారం,
01 ఏప్రిల్ 2025



# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకులు మూసాపేట్ వాస్తవ్యులైన చున్నుపషా ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన రంజాన్ పర్వదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ రంజాన్ మాసం మొత్తం చేసిన ప్రార్థనలు మీకు అదృష్టాన్ని కలిగించాలని, మీ జీవితంలో ఆనందాన్ని అందించాలని కోరుకుంటూ అందరితో శాంతియుతంగా కలిసి మెలిసి ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని, వేడుకలు పాల్గొన్నటువంటి వారందరినీ ఆత్మీయంగా పలకరించి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆహ్వానం మన్నించి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు ని చున్నుపషా సన్మానించి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

# నల్లవల్లి ప్యారా నగర్ డంప్ యార్డ్ వ్యతిరేకంగా గుమ్మడిదలలో 55 వరోజు గుమ్మడిదల మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి.



రిలే నిరాహార దీక్షలో అనంతారం కురుమ సంఘం ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. నిరసన కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి కుమార్ గౌడ్, దోమడుగు బాల్ రెడ్డి, రైతు అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి పోచుగారి మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జగ్గారెడ్డిబాల్ రెడ్డి, దీక్షలో కురుమ సంఘం ప్రతినిధులు రాజేశ్వర్ కురుమ, యాదగిరి కురుమ, శ్రీకాంత్ కురుమ, మనీష్ కురుమ, అజయ్ కురుమ, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్వచ్ఛభారత్ అభియాన్ ఫౌండర్ అండ్ చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఉగాది రోజున కూకట్పల్లి బిజెపి ఆఫీస్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య ప్రకాష్ రావు హాజరై ఆయన చేతుల మీదగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వడ్డేపల్లి రాజేశ్వర రావు, సూర్యారావు, శ్రీకర రావు , వినోద్, పద్మాకర్, వచ్చి మజ్జిగ మంచినీరు పంపిణీ చేశారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

● పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 31:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి వెళ్లి ముస్లిం సోదరులకు మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు ముస్లిం సోదరులు మరియు రమేష్ చౌహాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి రాజు మున్సిపల్ నాయకులు, ఆకాష్ పాటిల్ మనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పవన్, తదితరులు పాల్గొన్నారు

# దుర్గామాత జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 31:** నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్ పేట్ లోని మత్తడి పోచమ్మ దుర్గాభవాని అమ్మవార్ల జాతర ఉత్సవాలలో నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి గారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ ఆలయ కమిటీ బాధ్యులు దారం మహేష్, శెట్టి శంకర్, సంతోష్, సేవాలాల్ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ చౌహన్, మల్లోడి తుకారాం, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకతను చాటిన "బంధాల బరువెంత "

● కన్నీళ్లు పెట్టేంచే సన్నివేశాలతో రక్తి కట్టించిన "నాటిక"



**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** మానవ సంబంధాలకు విలువ లేకుండా పోతున్న నేటి రోజుల్లో ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకతను చాటి చెబుతూ సందేశాత్మకంగా సాగిన "బంధాల బరువెంత" నాటిక ఆద్యంతం ఆకట్టుకుంది.పొలమూరు డి ఎన్ ఆర్ గ్రౌండ్స్ లో శ్రీ శారదా కళానికేతన్ ఆధ్వర్యంలో సాంఘిక నాటిక ప్రదర్శన నిర్వహించారు.గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు తాడి సుబ్బారెడ్డి దర్శకత్వం లో చెలికాని వెంకట్రావు రచించిన ఈ నాటిక లో పాత్రధారులు తమ నటనతో ఆహుతులను రంజింపజేశారు.ముఖ్యంగా పార్వతీశం పాత్రలో సుబ్బారెడ్డి నటన నాటికకి మరింత వన్నె తెచ్చింది. ఉమ్మడి కుటుంబంలో కొడుకులు,కోడళ్ళు, మనవలుతో ఆప్యాయంగా జీవించే ఒక ఉమ్మడి కుటుంబంలో చిన్న కోడలు ప్రవర్తన కారణంగా వారు కుటుంబాన్ని వీడి నగరానికి వెళ్లిపోవడంతో నాటిక ఆరంభమవుతుంది.ఈ క్రమంలో తండ్రికి అనారోగ్యం కలగడం, వ్యవసాయంలో నష్టాలు రావడంతో పెద్ద కొడుకు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నా, నగరంలో ఉన్న చిన్న కోడలు ఏ విధంగా సహాయం చేయకుండా మానవత్వం చూపకపోవడం వంటి సన్నివేశాలు కన్నీళ్లు పెట్టిస్తాయి. తమ్ముడు కష్టాల్లో ఉన్నాడని మరదలు చెప్పిన మాటలకు పొలం అమ్మి డబ్బులు సాయం చేసే అన్నయ్య, చిన్న కోడలు ప్రవర్తన చూసి బాధ పడి ఆమెకు బుద్ధి చెప్పే పాత్రలో ఆమె తండ్రి చేసిన ప్రయత్నం అందరూ కలిసి ఉండటం వల్ల మానవీయ బంధాలు మరింత బలపడతాయని సందేశాన్ని అందించింది నాటిక..పార్వతీశం పాత్రలో తాడి సుబ్బారెడ్డి, పార్ధసారధిగా చేవలి శ్రీనివాస్,జనార్ధన్ గా కే. రామారెడ్డి, రైతుగా పి. శ్రీనివాసరావు, శివరావు గా సత్తిబాబు,సీతగా టి. శ్రీలేఖ, పావని గా ఎస్, సుజాత రెడ్డి తమ పాత్రలకు జీవం పోశారు. ప్రదర్శనను సొసైటీ మాజీ ఛైర్మెన్ సత్తి వీర రాఘవరెడ్డి, మల్లిడి నాగిరెడ్డి పర్యవేక్షించగా, తాడి శ్రీనివాస్ రెడ్డి, తాడి నాగిరెడ్డి, తాడి సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి కొండబాబు సహకారం అందించారు. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు.

# రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు





ఈ సందర్భంగా నూతనంగా MLCగా విజయం సాధించినందుకు గాను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సన్మానం చేసిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు శ్రీ జి.కిషన్ రెడ్డి గారికి రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి, శ్రీ చంద్రశేఖర్ జి గారికి మరియు రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ గారికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి, ఈటెల రాజేందర్ గారికి పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి,AVN రెడ్డి గారికి మరియు రాష్ట్ర నాయకత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ.పార్టీ పటిష్టతకు కృషి చేసి రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు తోడ్పడతాయని వారికి తెలియజేయడం జరిగింది.

# గ్రామాభివృద్ధికి విశేష సేవలు అందించడం అభినందనీయం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** సమాజ సేవే పరమావధిగా గ్రామభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న ద్వారంపూడి నారాయణరెడ్డి అభినందనీయులని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శారదా సంగీత కళానికేతన్ ఆధ్వర్యంలో పొలమూరు లో ఉగాది సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి మాణిక్యం దంపతులను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల చేతుల మీదుగా సన్మానించారు. ప్రముఖ సబ్ రిజిస్ట్రార్ తమలంపూడి సుబ్బారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యాపారవేత్తలు సబ్బెళ్ళ అమ్మిరెడ్డి,సత్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే తపన తో నారాయణ రెడ్డి చేస్తున్న కృషి ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక కళావేదిక అధ్యక్షులు కర్రి అచ్యుత రామారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి(బాబా), పొలమూరు హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వాసంశెట్టి నాగేశ్వరరావు,పూర్వపు ఎంపీటీసీ కొవ్వూరి వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సత్తి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు నీలం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 31:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ఈరోజు పవిత్ర రంజాన్ పండుగని పురస్కరించుకొని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులతో కలిసి వారికి అలయ్ బాలయ్ చేసి ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని మరియు ఈ రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నగేష్ శేట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు, కర్నె శ్రీనివాస్ పీసీసీ సభ్యులు,ఆనంద్ స్వరూప్ శేట్కర్ మున్సిపల్ మాజీ చైర్మెన్,దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, మరియు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు



# ఈద్ మీలాబ్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సిందం శ్రీకాంత్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హైదర్ నగర్ ఈద్గార్డ్ దగ్గర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ కి నమాజ్ తర్వాత ఈద్ ముబారక్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిందం శ్రీకాంత్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈద్ మీలాబ్ వంటి కార్యక్రమాలు మతసామరస్యానికి నిదర్శనమని ఇది ప్రజల మధ్యలో సహెూదర భవాని పెంపొందిస్తుందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినా మజీద్ కమిటీ నీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గంధం మన్యం,రూప, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ కలీం, హబీబ్, హుస్సేన్, అబ్దుల్ అమిత్,షరీఫ్ బాయ్, నరేందర్ రెడ్డి రాఘవేందర్ రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గుండు మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు



**గొల్లపల్లి (తెలుగు వెలుగు ):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ పిడి గ్రామంలో సోమవారం రోజున ఉగాది ఉత్సవాల్లో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించడం జరిగింది ఇట్టి ఎడ్లబండ్ల పోటీల్లో ప్రథమ బహుమతిగా షేక్ ఇమామ్ సాబ్ (ఆయాన్) తిరుమలాపూర్ పిడి గ్రామం వారు ద్వితీయ బహుమతిగా ఆర్ మధుకర్ మందమర్రి వారు తృతీయ బహుమతిగా మాదాసు వెంకట శివ చెర్లపల్లి వారు గెలుపొందడం జరిగింది

# షేక్ షాజహాన్ ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ మైనారిటీ మోర్చా నాయకులు షేక్ షాజహాన్ ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకల్లో షాజహాన్ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని షేక్ షాజహాన్ నీ సన్మానించి కుటుంబ సభ్యులందరికీ రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావుతో ఉన్న పరిచయాలను మధుర జ్ఞాపకాలని వేడుకలలో పాల్గొన్న రాజేశ్వరరావుతో పంచుకుని కాసేపు వారికున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

# దోర్లమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే దంపతులు,మాజీ ఎమ్మెల్యే





**తెలుగు – వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం పేరా రామచంద్రపురం దోర్లమ్మ అమ్మవారి తీర్థ మహెూత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సోమవారం వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను పూలమాల,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిటిడి నేత తాతా రెడ్డి, ఎన్ డి ఏ నేతలు, వైసిపి నేత సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, వైసిపి నేతలు ఉన్నారు.





## ప్రమాదాల నివారణకు చర్యలు లేవా..!తీసుకోరా..?

**- రాజీవ్ రహదారి పై నిత్యం ప్రమాదాలు జరగాల్సిందేనా?**

**గోదావరిఖని: మార్చి31:** గోదావరిఖని జి ఎం కాలనీ సమీపంలోని రాజీవ్ రహదారి మూలమలుపు లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో లారీలు, వ్యాన్, కార్లు బోల్తా కొట్టడం వల్ల డ్రైవర్, క్లీనర్లు, వాహనదారులు తీవ్ర ప్రమాదాల బారిన పడ్డ సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అదే ప్రాంతంలో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి పూర్తిగా నుజ్జునుజ్జయిన సంఘటన తీవ్రంగా కలచివేసింది. సోమవారం ఉదయం మంచిర్యాల వైపు నుండి వస్తున్న కర్ణాటక కు చెందిన కెఏ32సి 7417నంబర్ గల ట్యాంకర్ పల్టీకొట్టింది. దీంతో ఆ ప్రాంతం అంతా భయానక వాతావరణం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు, హెచ్కెఆర్ టోల్ ప్లాజా సిబ్బంది ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేశారు. ఈ సంఘటనలో ఏవరికి ఎలాంటి ప్రమాదం జరిగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు ప్రభుత్వాన్ని, సంబందిత అధికారులను కోరుతున్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రూపొందించిన పంచాంగ ఆవిష్కరణ

**- జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్**



**హైదరాబాద్, కరీంనగర్,మార్చి31:** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జే ఐ ) రూపొందించిన పంచాంగాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీజేపీ హైదరాబాద్ సిటీ కార్యాలయంలో విడుదల చేశారు. పంచా ంగాన్ని అందంగా ముద్రించిన డబ్ల్యూ జే ఐ ని అభినందించారు. ఈ సంవత్స రంలో డబ్ల్యూ జే ఐ చేపట్టే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలుగు జర్నలిజంలో డబ్ల్యూ జే ఐ ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలని దేశహితానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనతికాలంలోనే తెలంగాణలో డబ్ల్యూ జే ఐ వేగంగా పురోగమించడం శుభ పరిణామమన్నారు...ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమాల్లో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర సలహా దారుడు మురళీమనోహర్, గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా , ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ వాద జర్నలిస్టులను ఐక్యం చేస్తున్న డబ్ల్యూజేఐ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జాతీయ భావాలు కలిగిన జర్నలిస్టులను ఐక్యం చేసే ఉద్దేశంతో ఏర్పాటై, దేశవ్యాప్తంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాతెలంగాణ శాఖ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని వెలువరించడం అభినందనీయమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.స్థానిక చైతన్యపురి లోని మహాశక్తి ఆలయంలో ఆదివారం సాయంత్రం డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగాన్ని ఆయన ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సత్యనారాయణ, సభ్యులు డిఎస్ ప్రసాద్, గంగం రాజు, కస్తూరి ప్రభాకర్, ఎస్ మహేష్, ఆడెపు లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు జాదవ్, శరత్ కుమార్ రావు,ఠాకూర్ సంతోష్ సింగ్, రవీందర్ రెడ్డి, నార్సని కేదారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పురస్కారాలు



**పెద్దపల్లి:** యాదవ చారిటబుల్ ట్రస్ట్,అఖిలభారత యాదవ మహాసభ సంయుక్తంగా నిర్వహించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు, ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం పెద్దపల్లి ఆర్కే గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అద్యక్షులు మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అద్యక్షులు మేకల మల్లేశం యాదవ్ ఆద్యక్షతన నిర్వహించారు. ఆదివారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకల్లో కవులు,కళాకారులచే కవి సమ్మేళనం, అర్.ఆర్ రమేష్ వేణుగానం, పిల్లల నృత్య ప్రదర్శనలు అలరించాయి. పురోహితులు కొండపాక శ్రీనివాసచార్యులు ఉగాది పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రవచనాలు, పంచాంగ శ్రవణం, జాతక ఫలాల విశ్లేషణ చేశారు. అనంతరం ఉగాది పచ్చడి, బక్షాలు,పులిహెూర ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన యాదవులకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ వారు ఉగాది పురస్కారాలను అందజేసి సత్కరించి ముఖ్యఅతిదులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. కెనడాకు చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ పేద యాదవ విద్యార్థినికి తన ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూతను అందించారు. విద్య, క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న తమ్మడవేణ స్వప్నకు రూ.25 వేల నగదును యాదవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు అందజేశారు. మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. ట్రస్ట్ అనేక సామాజిక కార్యక్రమాలను నిరుపేద యాదవులకు సహాయం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సహాయం అందించడం, వృద్దుల సంరక్షణ పలు ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. యాదవులకు రాజకీయంగా అవకాశాలు కల్పించడం ద్వారా వారి సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ట్రస్ట్ అద్యక్షులు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ... ఈ చారిటబుల్ ట్రస్ట్ నిరుపేద యాదవులకు సహాయం చేయడానికి కట్టుబడి ఉందని చెప్పారు. ట్రస్ట్ భవిష్యత్తులో మరిన్ని సంరక్షణ తోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు, యాదవ చారిటబుల్ ట్రష్టు నాయకులు, కుల పెద్దలు, యాదవ సోదరులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నిరుద్యోగ యువతకు రాజీవ్ యువవికాసం చేయూతనిస్తోంది..

**• టెలి కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**



**మంచిర్యాల :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం చేయూతనిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనిస్తుందని అన్నారు. వీలైనంత ఎక్కువ మంది అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లా, మండల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకం రూపొందించినట్లు వెల్లడించారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. 50 వేల రూపాయల లోపు రుణం 100 శాతం మాఫీ, 1 లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం రాయితీ, 1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం ప్రభుత్వ రాయితీ లభిస్తుందని వెల్లడించారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వర్తిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి వార్షిక ఆదాయం 2 లక్షల రూపాయల లోపు ఉండాలని వెల్లడించారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ / మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునేలా జిల్లా మండల అధికారులు దినపత్రికలు, ప్రసార సాధనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.జిల్లాలో అర్హత గల వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాల జారీలో సంబంధిత తహసిల్దార్ల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లను ప్రారంభించిన అడ్రియాల ఎస్.ఓ.టూ జీ.ఎం



**రామగిరి:** ఫ్రెండ్లీ మ్యాచ్ లు విద్యార్థుల మధ్య స్నేహాభావాన్ని పెంపొందిస్తాయని అడ్రియాల ఏరియా ఎస్ ఓ టు జీ.ఎం బండి సత్యనారాయణ అన్నారు. సెంటినరి కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సెంటినరి కాలనీ,ఎన్.టీ.పీ.సీ శ్రీ చైతన్య స్కూల్ అండర్-16 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. గెలుపు ఓటములు,సహజమని ఎప్పుడూ ఒకే తీరుగా ఆట ఆడాలని,ఓడితే ఆట మరింత మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతము పోటీ తత్వము పెరిగిందని,దానికి అనుగుణంగా మనం కూడా ప్రతిరోజు క్రికెట్ ప్రాక్టీస్ చేస్తూ పోటీ పడాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉదయం పూట గ్రౌండ్ కి వచ్చి వ్యాయామం చేయాలని అన్నారు.దీనివల్ల మన ఆరోగ్య పరిస్థితి తో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు.సెంటినరి కాలనీ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావ్ రెండు జట్టుల ప్లేయర్స్ కు పెన్నులు బహుమతుగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పీవీరావు,బుర్ర తిరుపతి,చిందం రమేష్,మాజీ వార్డ్ మెంబెర్ తన్నీరు ప్రదీప్,పాలేటి రవి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అభివృద్ధి మరింత పురోగతి చెందాలి: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని: మార్చి 31:** రామగుండంను సుందర నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని ఎమ్మెల్యే ఎంఎస్. రాజ్ ఠాకూర్ సింగరేణి, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్, మున్సిపల్ అధికారులను కోరారు. నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, కమిషనర్ జె. అరుణ శ్రీతో కలిసి సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షించారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత రాకుండా తాను చూసుకుంటానని అధికారులు పనుల్లో వేగం పెంచాలని అన్నారు. వేసవి కాలంలో కాలనీలలో నీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. రామగుండం నగరంలో పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , రోడ్లు నిర్మించడానికి డిపిఆర్ తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రామగుండం పట్టణంలో రూ" 200 కోట్ల అంచనా వ్యయంతో 27 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఫ్లై ఓవర్ , డబుల్ రోడ్డుతో ఆ ప్రాంతం త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు కూడా త్వరలో పూర్తి కానుందని, ఇరువైపులా లాండ్ స్కేపింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. 2ఎ మోరీ, 5ఇంక్లైన్ మోరీ లను కలుపుతూ రోడ్డు నిర్మించాలన్నారు. ఈ రెండు వంతెనల వద్ద వర్షా కాలంలో నీళ్ళు నిలవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన అన్ని చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీరామ నవమి పురస్కరించుకొని కోదండ రామాలయం లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. టియుఎఫ్ఐడిసి, 15వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ తదితర పథకాలతో ప్రతిపాదించిన పనుల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, సింగరేణి ఆర్జి1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఆర్ఎఫ్సిఎల్ డిజిఎం రమేష్ ఠాకూర్, సీనియర్ మేనేజర్ వెంకట రెడ్డి , సింగరేణి ఎస్ ఇ ( సివిల్) వర ప్రసాద్ , సీనియర్ ఇ ఓ లలిత, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సూర్య నారాయణ, నగర పాలక సంస్థ ఇ ఇ రామన్, వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండలోని సామూహిక అత్యాచార ఘటనపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆరా



**జడ్చర్ల:** ఊర్కొండ మండలంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటనలో నిందితులు ఎవరైనా వదిలేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరానని వెల్లడించారు.ఊర్కొండలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఆరుగురు యువకులు ఒక వివాహిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో ఫోన్లో మాట్లాడిన అనిరుద్ రెడ్డి పవిత్ర ప్రదేశంలో ఈ దురాగతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అత్యాచారానికి పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా తన నా దృష్టికి వచ్చిందని అయితే ఈ సంఘటనకు పాల్పడింది ఎవరైనాప్పటికీ తాను బాధిత యువతికి న్యాయం చేయాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. ఈ సంఘటనలో బాధిత యువతికి అండగా ఉంటానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. పోలీసులతో మాట్లాడి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి రాత్రి పూట బస చేసే భక్తులకు రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలోనీ యువతులు కూడా జరిగిన సంఘటన పట్ల భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.

## కలెక్టర్‌లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్



**గద్వాల, మార్చి 31:** రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు.



అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్

- దేశాన్ని మతతత్వ శక్తులతో కాపాడుకోవాలి
- ధర్మం.. రాజకీయం వేరు కాదు.. ఇస్లాం నాయకత్వ లక్షణాలను నేర్పింది
- సాలెహ్ నగర్ ఈద్గాలో పెద్ద ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఈదుల్ ఫితర్ సందేశం
- ఈద్-ఉల్-ఫితర్ పండుగ నమాజ్ కు వేలాదిగా హాజరైన ముస్లింలు





**కరీంనగర్, మార్చి 31:** జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్ మాసం అని, మానవీయ విలువలకు తిలోదాకాలిచ్చిన వారికి, రమజాన్ మాసంలో గడిపే జీవన విధానం చక్కటి ఉదాహరణ అని కరీంనగర్ ఈద్గా పెద్ద గురువు, ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. సోమవారం నగరంలోని రేకుర్తి సాలెహ్ నగర్ ఈద్గాలో ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి ముఫ్తి ఘియాస్ మొహియోద్దీన్ ఈద్–ఉల్–ఫితర్ సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని దేశాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కంకర బద్ధులై కృషి చేయాలని కోరారు. మతతత్వ శక్తులతో దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు ధర్మం రాజకీయం వేరు కాదని ప్రతి ఒక్కటి ధర్మంతో ముడిపడి ఉందని గుర్తు చేశారు, ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అని కానీ ఇక్కడ ఒక వర్గం వారికి పెద్దపీట వేస్తూ మైనారిటీలను అణగదొక్కే కుట్రలు చేస్తున్నారని న్యాయస్థానాలను సైతం లెక్కచేయకుండా పాలకుల వ్యవహార శైలి ఉందని, ఇది ప్రజాస్వామ్యం వ్యవస్థకు మాయని మచ్చగా మిగిలిపోతుందని అభివర్ణించారు. భారతదేశం సకల కులాల మతాల ఆచార వ్యవహార సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ప్రపంచంలో ఆదర్శవంతమైనటువంటి ఈ దేశాన్ని ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థను అనగదొక్కేందుకు కేవలం ఒక వర్గం యొక్క ఓట్లు పొందడం కోసం కులాల వారిగా మతాలవారీగా ప్రాంతాలవారీగా విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు ఎటువంటి కుహానా వాదులకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలని సెక్యులర్ వాదులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లింలు జరుపుకునే 'ఈద్'కి రంజాన్ మాసంతో సంబంధం ఉండటం వల్ల ఈ పండుగ అదే పేరుతో ప్రసిద్ధికెక్కింది. నిజానికి రమజాన్ అన్నది సంవత్సరంలోని పన్నెండు నెలల్లో తొమ్మిదవ నెల పేరు. దీనికింతటి ప్రత్యేకత రావడానికి కొన్ని కారణాలున్నాయి. సర్వ మానవాళికి మార్గదర్శక గ్రంథమైన పవిత్ర ఖురాన్ రమజాన్ మాసంలోనే అవతరించింది. మానవజాతికి జ్ఞానకాంతిని ప్రసాదించే దివ్యజ్యోతి రమజాన్ మాసంలో అవతరించిన కారణంగానే ఈ మాసానికి ఇంతటి గౌరవం, ఘనత, పవిత్రత ప్రాప్తమయ్యాయి. మానవుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి అద్భుతంగా ఉపకరించే 'రోజా' అనే ఉపవాస వ్రతాన్ని కూడా దైవం ఈ నెలలోనే విధిగా చేశాడు. ఇది జనహృదయాల్లో భయభక్తులు జనింపజేసి, మానవీయ విలువలను, సుగుణాలను పెంపొందిస్తుంది. పాపకార్యాలు, దుర్మార్గాల వైపుకు మనసు పోకుండా కాపాడుతుంది. ఉపవాసం వల్ల సహనశక్తి పెరుగుతుంది. జాలి, దయ, కరుణ, త్యాగం, పరోపకారం లాంటి సద్గుణాలు అలవడతాయి. స్థితిపరులు ఉపవాసం పాటిస్తే, పేదసాదల ఆకలి బాధను వారు అనుభవపూర్వకంగా తెలుసుకోగలుగుతారు. ఇలా మరెన్నో మానవీయ, నైతిక సుగుణాలను మానవుల్లో పెంపొందింపజేసే ఏర్పాటును చేసిన విశ్వప్రభువుకు కృతజ్ఞతగా నెల రోజుల ఉపవాసాలను ముగించి షవ్వాల్ మొదటి తేదీన ఈద్ జరుపుకుంటారన్నారు. దేవుని మన్నింపు లభించే మహత్తర శుభదినం ఈద్. తప్పులు, పొరపాట్లకు క్షమాపణ కోరుకునే రోజు ఈద్. జరిగిన తప్పుల పట్ల సిగ్గుపడుతూ, ఇకముందు తప్పులు చేయం అని, దైవమార్గంపై స్థిరంగా ఉంటామని సంకల్పం చెప్పుకునే రోజు ఈద్. కనుక దేహంలో ప్రాణం ఉండగానే దైవం ఇచ్చిన సదవకాశాన్ని వినియోగించుకొని సన్మార్గం వైపు మరలాలి. ఒక విషయం సత్యమని తెలిసినా దానికనుగుణంగా తమ జీవితాలను మలచుకోడానికి చాలామంది ముందుకు రారన్నారు. ఇదే మానవుల బలహీనత. దీన్ని అధిగమించడంలోనే విజ్ఞత, వివేకం దాగి ఉన్నాయి. పుట్టిన ప్రతి మనిషీ గిట్టక తప్పదన్న విషయం ఎంత సత్యమో, ఈ అశాశ్విత దేహం నుండి ఆత్మ ఎప్పుడు వీడిపోతుందో ఎవరికీ తెలియదన్నదికూడా అంతే సత్యం. అందుకే ఈ ఆత్మజ్యోతి ఆరిపోకముందే జాగృతమై దైవం వైపు మరలాలి. జరిగిపోయిన తప్పుల్ని సవరించుకొని రుజుమార్గం పైకిరావాలి. మనం తెలిసీ తెలియక చేసిన పాపాలను క్షమించడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడన్నారు. పవిత్ర రమజాన్ దీనికి చక్కని అవకాశం కల్పించింది. ఈ నెల్లాళ్ళూ ఎంతటి నియమ నిష్టలతో గడిపారో ఇకముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తామని ప్రతిన బూనాలి. ఈద్ పర్వదినం సందర్భంగా ఇలాంటి దృఢ సంకల్పం చెప్పుకుంటే అది నిజమైన పండుగ రోజు అవుతుంది. జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసే శుభదినం అవుతుంది. ఒకవేళ ఈవిషయాలపట్ల శ్రద్ధ వహించక పోతే ఈద్ సౌభాగ్యానికి దూరమయ్యే ప్రమాదం కూడా ఉంది. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దైవానికి కృతజ్ఞతలు చెల్లిస్తూ పవిత్ర జీవితం గడిపే ప్రయత్నం చెయ్యాలని సూచించారు. వ్యాధుల బారినుండి, అప్పుల బారినుండి, శత్రువుల బారినుండి, కరువుకాటకాల నుండి, దారిద్ర్యం నుండి తమను, దేశాన్ని, యావత్ భూప్రపంచాన్ని రక్షించమని, ముఖ్యంగా కరోనా మహమ్మారి నుండి మానవాళినంతటినీ కాపాడమని విశ్వప్రభువును వేడుకోవాలి. స్నేహితులు, బంధువులు, ఇరుగు పొరుగు, పరిచితులు, అపరిచితులందరితో సంతోషాన్ని పంచుకోవాలి. 'ఈద్ ముబారక్' అంటూ శుభాకాంక్షలుతెలుపుకోవాలన్నారు. పండుగ పరమార్థాన్ని అవగాహన చేసుకుంటే రమజాన్ ఆరాధనల ఆశయం నెరవేరుతుంది. భావి జీవితాలు సుఖసంతోషాలతో గడిచిపోతాయి. సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయి. ఒక చక్కని సుందర సమాజం ఆవిష్కృతమవుతుంది. పండుగ పంచిన మంచి మానవ జీవితాల్లో చివరి శ్వాస వరకూ గుబాళించాలని మనసారా కోరుకుందామని సందేశం ఇచ్చారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు ఈద్–ఉల్–ఫితర్ శుభాకాంక్షలు తెలిపి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.

# బెజ్జంకికి వ్యవసాయ కళాశాల మంజూరు

- ఉగాది వేళ మరో తీపి కబురు
- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి..





**బెజ్జనకి,మార్చ్31:** బెజ్జంకి మండలానికి వ్యవసాయ కళాశాల మంజూరయిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఉగాది పండగ సందర్భంగా మానకొండూరు మండలం కొండపలకల గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మానకొండూర్ మంజూరు చేయించుకోగా, ఇప్పుడు వ్యవసాయ కళాశాల కూడా మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. దసరా పండగ రోజున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, వ్యవసాయ కళాశాల మంజూరైనట్టుగా తీపి కబురును ఉగాది రోజున ప్రజలకు అందిస్తున్నామన్నారు. బెజ్జంకిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుతో మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధిలో మరో ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహిస్తున్న ఈ వ్యవసాయ కళాశాలను మానకొండూరు నియోజకవర్గంలోని బెజ్జంకి మండలానికి మార్చాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగానే ఈనెల 28న రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ ఉత్తర్వుల నేపథ్యంలో బెజ్జంకి మండలంలో పూర్తి స్థాయిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర అవసరాలతో ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనను పంపాలని ఆ ఉత్తర్వులో ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారాణి తెలిపారు. బెజ్జంకి మండలానికి వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించడంపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి రెండు విద్యాసంస్థలు మంజూరైనట్టుగా ఎమ్మెల్యే చెప్పారు. వ్యవసాయ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తానని ఆయన చెప్పారు. వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిన సీఎంకు, ఎందుకు సహకరించిన మంత్రులకు ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధిని వేగవంతం చేశానని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. రోడ్డు లేని చోటల్లా రోడ్లు వేసామని, రోడ్డు నిర్మాణాలలో ఎస్సీ కాలనీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు ఆయన వివరించారు. **యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి,** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యువ వికాస పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ పథకం కింద అర్హులైన వారు దరఖాస్తులు తీసుకోవాలని, ముఖ్యంగా అనుభవం ఉన్న రంగాలకు సంబంధించిన యూనిట్ల కోసమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. **చెక్కుల పంపిణీ:** కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం కింద మంజూరైన చెక్కులను కొండపలకల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.

## స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఉగాది వేడుక

**కాప్రా, మార్చి 31 :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 30/ 3/ 2025 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో ఉగాది నూతన సంవత్సర వేడుకలు చేయడం జరిగింది. కార్యక్రమానికి సమన్వయకర్తగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు వ్యవహరించారు. వసంతకాలం తెలుగువారికి ఎంతో ప్రాముఖ్యత కలిగింది. వసంత కాలాన్ని ఆహ్వానిస్తూ తెలుగువారి నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. నూతన సంవత్సరాన్ని ఆహ్వానం పలుకుతూ స్ఫూర్తి గ్రూపు నాయకులు అల్లూరి శారద ఉగాది పచ్చడి తయారుచేసి అందరికీ అందించడం జరిగింది. షడ్రుచులతో ఉగాది పచ్చడి చాలా అద్భుతంగా ఉంది. తెలుగువారి నూతన సంవత్సరం ప్రారంభంలో భారత ప్రజానీకానికి సమాన అవకాశాలు కల్పించినటువంటి రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పీఠికను చదివి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు చెప్పారు. ప్రజాతంత్ర నాయకులు కోమటి రవి గారు రాజ్యాంగ పీఠికను చదువగా అందరూ దానిని పటించి ఆకలింపు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోమటి రవి మాట్లాడుతూ రాజ్యాంగం భారత ప్రజలను ఐక్యంగా నిలబెట్టడం కొరకు తోడ్పడుతుందని అన్నారు. అసమానతలు లేని, ఎటువంటి వివక్ష లేని సమాజం రూపొందించేందుకు కోసం రాజ్యాంగం తోడ్పడుతుందని దాన్ని అందరూ పాటించాలని కోరారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు జయరాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించిన డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక వివక్షలకు గురై వాటిని ఎదిరించి అత్యంత ఉన్నతమైన చదువులు చదివిన తర్వాత, భారత రాజ్యాంగం రాయటానికి అవకాశం దొరికిందని దాన్ని పూర్తిగా సద్వినియోగం పరుచుకొని విశిష్టమైన, ఉన్నతమైన రాజ్యాంగాన్ని తయారు చేసి మనకందరికీ ఇచ్చారని అన్నారు. దాన్ని మనం ఆచరణలో పెట్టాలని చెప్పారు. నేడు పాలకులు ఆ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారని, దాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ఉందని స్ఫూర్తి గ్రూపు యువ నాయకులు గిరీష్ సూచించారు. అల్లూరి శారద, శివన్నారాయణ, పాష , కృష్ణమాచారి ప్రసంగించారు. రాజ్యాంగ పీఠికను రాజ్యాంగంలోని లక్ష్యాలను ప్రతి విద్యార్థికి తెలియజేసే విధంగా పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని, ప్రజలందరికీ రాజ్యాంగం అర్థమయ్యే విధంగా పాలకులు విరివిగా అందుబాటులో ఉంచాలని కోరారు. అనంతరం ఉగాది పర్వదినాన రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం కొరకు చేసిన ప్రయత్నాన్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి శివరామకృష్ణ, శ్రీనివాసరావు, కృష్ణమాచార్యులు, గిరీష్, పాష, శారద, కోమటి రవి, గొడుగు యాదగిరిరావు, శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 39వ డివిజన్ బిజెపి శ్రేణులతో కలిసి మన్‌కీ బాత్ వీక్షించిన పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...



**కరీంనగర్,మార్చ్31:** కరీంనగర్ పట్టణం 39వ డివిజన్ విద్యానగర్ లో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి మన్ కి బాత్ ని వీక్షించారు. ఈ ప్రోగ్రాం అనంతరం ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది శ్రోతలు మన్ కి బాత్ కి సహచరులుగా మారారన్నారు. ముఖ్యంగా దేశం నలుమూలల నుంచి సేకరించిన సమాచారంతో, ఆదర్శమైన అంశాల,విజయాల ను ఆకాశవాణి ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ప్రధాని మోదీ చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ప్రతి నెలలో చివరి ఆదివారం రోజున సానుకూల సమాచారం కోసం దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారనేది మన్ కీ బాత్ రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు.న్యాత ప్రవీణ్. ప్రదీప్ తో పాటుగా ఇతర నాయకులు పాల్గొన్నారు..

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు...





**కరీంనగర్,మార్చ్31:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్,సేవా భారతి కరీంనగర్ పట్టణం సీతారాంపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆరేపల్లి ఉప బస్తి లో శ్రీ రాజరాజేశ్వర కాలనీ లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో పంచాంగ శ్రవణం , కాషాయ ధ్వజాలు , ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో బస్తీ పెద్దమనిషి కోట బుజ్జన్న, విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దవులూరి మురళీధర్ జీ,నగర వ్యవస్థ ప్రముఖ్, పాదం రమేష్ జీ , నగర సేవా ప్రముఖ్, మీయపురం రామకృష్ణ జీ, మండల తిన్ సేవ ప్రముఖ్, గుర్రం వెంకటేష్ జీ, మండల తిన్ శరీరక్ ప్రముఖ్, అది సందీప్ జీ, బారి జితేందర్ జీ, తదితరులుపాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

### - ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్,మార్చ్31:** నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూజలు నిర్వహించిన అనంతరం వేద బ్రాహ్మణుడు రామకృష్ణాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు వారి వారి గోత్ర నామాలతో పంచాంగం చెప్పించుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



## గంగాధర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణం



**గంగాధర, మార్చి 31 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలోని మధురానగర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమము నిర్వహించినాము. పవన్ శర్మ పంచాంగ శ్రవణం చేసినారు. ఇట్టి కార్యక్రమానికి గంగాధర మండలంలోని ఆర్యవైశ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఓరియంట్ సిమెంట్ క్యాంటీన్ బిల్డింగ్‌ను ఎత్తుకెళ్తున్న లారీ?.

### - సెక్యూరిటీ సిబ్బంది ముందు నుండి తీసుకు వెళ్తున్న ఎవరూ పట్టించుకోలేదా?.




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 31:** మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ప్రధాన రహదారి కి ఎదురుగా గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కార్మికుల కొరకు నిర్మించిన క్యాంటీన్ బిల్డింగ్ ను పట్ట పగలే ఒక లారీ లోనికి క్యాంటీన్ బిల్డింగ్ ను తీసుకు వెళుతున్న అక్కడ ఉన్న సిబ్బంది కానీ,ఉద్యోగులు గానీ,కార్మికులు కానీ ఎవరు పట్టించుకోనట్లు కనిపిస్తుంది. భారీ వాహనంలో అంత పెద్ద బిల్డింగును ఎలా అమర్చారో తెలియాల్సి ఉంది.ఈ లారీ ఎటు వెళ్లిందో తెలుసుకునేందుకు8186872002 ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.( ఈరోజు ఏమిటనేది ఒకసారి గమనించండి). ఆలోచన చేయండి,కంగారు పడకండి.

## కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం...

### -హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్,మార్చ్31:** మానకొండూర్ మండలం కొండపలకల గ్రామంలోని కోదండ రామాలయం లో విశ్వా వసు నామ తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా ఆలయ అర్చకులు నమిలికొండ రఘురామాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. సందర్భంగా అన్ని రాశుల వారి జాతక ఫలాలను చెప్పడమే కాకుండా కవ్వంపల్లి రాశి ఫలాన్ని పంచాంగ ప్రవచకులు వివరించారు. అంతకు ముందు తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యేకు పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి రవీంద్ర చారి, మ్రరి ఓదెలు యాదవ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్.ఎస్ ఎల్ ఎన్ గౌడ్, ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ కుమార్,నాగిశెట్టి రాజయ్య, గడ్డం మార్కండేయ, మాడ తిరుపతి రెడ్డి దూలం దేవేంద్ర, వీరస్వామి తోట శ్రీనివాస్,రాములు, వాల అంజుత్ రావు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గోపగోని బసవగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి నాంపల్లి తిరుపతి, మీస సత్యనారాయణ, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మడుపు ప్రేమ కుమార్, కొంద్ర సురేష్, తమ్మిశెట్టి రాజేష్,కానిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి

### ● ముంబై క్రైస్తవ, అంబేడ్కరైట్ల డిమాండ్



**ముంబై, మార్చి 31 :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ పాడేరు పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముంబైలోని క్రైస్తవ పెద్దలు, అంబేడ్కరైట్ సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం ముంబైలోని అంబేడ్కర్ సమాధిఐన చైత్యభూమి వద్ద సంఘ సభ్యులతో కల్సి నిరసన వ్యక్తం చేశారు. సీనియర్ అంబేడ్కరైట్ నేత వడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అటుఆంధ్రా ఇటు కేంద్రంలో దేశవ్యాప్తంగా ఏదో ఒకచోట మైనార్టీలపై ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. వివిధ మైనార్టీల మతాలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు అనుకున్న స్థాయిలో స్పందించడం లేదని ప్రశ్నించారు. అయితే ఇప్పటికైనా ముంబై తెలుగు చర్చి పాస్టర్లు మౌనం పాటించకుండా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని, బైబిల్ లో ప్రశ్నించాలనే గొప్ప సందేశాన్ని మర్చొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నిందితులకు శిక్ష పడేలా రాజ్యాంగబద్ధ పోరాటాలు చేయాలని అంబేడ్కరేట్ల మద్దతు ఎల్లపుడు ఉంటుందని సూర్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యువజన సంఘం (అంధేరి) నూతనంగా ఎన్నికైన కొత్త కమిటీ అధ్యక్షులు కొలాటి ప్రకాష్, ఉపాధ్యక్షులు కొల్లబత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కలిగితి తేజస్, కోశాధికారి మండ ప్రసాద్, పి.న్యూటన్ బాబు, క్రైస్తవ సంఘ పెద్దలు జాషువా బర్నబాస్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే ఆనాడు తెలంగాణ ఏర్పడింది...పదేళ్లు కేసీఆర్‌ను సీఎంగా దీవించింది ఆడబిడ్డలే...

### ● మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



**బెజ్జంకి,మార్చి31:** బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ లో రైతు బాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఎఫ్రీల్ 27 వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్ళడానికి మొక్కజొన్న కంకులు ఎరుతూ కూలీ పని చేసిన ఆడబిడ్డలకు కృతజ్ఞతలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ను ముందుండి నడిపి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినది ఆడబిడ్డలే,కొట్లాడి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం ఆగం కావొద్దు సారూ మీరుంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని పదేళ్లు కేసీఆర్ సార్ ను దీవించి సీఎం చేసింది ఆడబిడ్డలే. వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం వాహనాలను బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని చెప్పిన కూడా ఆడబిడ్డలు తమ సొంత ఖర్చులతోనే వాహనాలు ఏర్పాటు చేసుకుని వస్తామని కూలి పని చేసిన ఆడబిడ్డలకు శతకోటి వందనాలు.తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ గులాబీ పార్టీ...గులాబీ పార్టీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం లేదు, ఆడబిడ్డల కళ్ళలో ఆనందం లేదని ఆడబిడ్డలే సొంతంగా వాహనాలు పెట్టుకుని వస్తామని అనడం ఆడబిడ్డల అభిమానానికి ధన్యవాదాలుకేసీఆర్ సార్ లేకుంటే కాళేశ్వరం లేదు... మధ్యమానేరు లేదు...ఇయ్యల అనంతగిరి రిజర్వాయర్ ద్వారా వస్తున్న కాల్వ నీళ్ళతో భీడుభూముల్లో సైతం పుట్లకొద్ది ధాన్యం,మొక్కజొన్నలు పండుతున్నాయంటే కారణం కేసీఆర్ తెచ్చిన కాళేశ్వరం నీళ్లతోనని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పదేళ్ల కాలంలో మానకొండూర్ ఎమ్మెల్యే గా రసమయి బాలకిషన్ అన్న కాల్వలు తెచ్చిన పుణ్యాన్నే ఇయ్యల్ల మా బ్రతుకుల్లో ఆనందం ఉందని రైతులు పేర్కొంటున్నారు.రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యానా సాగు నీళ్లు ఇవ్వడానికి కారణమైన కేసీఆర్ సార్ పెట్టబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మేము సైతం తరలివస్తామని రైతులు అంటున్నారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా దండు కదలబోతుంది.

## 4న నిర్వహించే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### ● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, మార్చి 31:** పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈనెల 4వ తేదీన పరకాల లలిత కాన్ఫరెన్స్ హాల్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన రంజాన్ ప్రార్థనలు








**జవహర్ నగర్, మార్చి 31:** మేడ్చల్ జిల్లా, కాప్రా మండల స్థానిక జవహర్ నగర్ పరిధిలోగల ఆయా ఈద్గాలలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గా లో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీ లో గల నయా ఈదుగాలో సయ్యద్ ముబాషీర్ అలియాస్ అబ్బు, ఫయాజ్ ఖాన్, సయ్యద్, ఎండి మౌలానా ఖాద్రి, ఎండి అక్తర్, మున్ను, అంబేడ్కర్ నగర్ ఈద్గా లో ఎండి ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, మల్కారం ఈద్గా లో ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గా లో ఎండి కరమంఖాన్ , అరుంధతి నగర్ ఈద్గా లో షేక్ సుల్తాన్, వైయస్సార్ నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గా లో ఎండి జావిద్ ఆధ్వర్యంలో ప్రార్థన జరిగాయి. దేవుడి ఆజ్ఞలను తప్పకుండా అనుసరిం చాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లాహుతాల అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు అదేవిధంగా ఈ పై కార్యక్రమాలు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థన ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఎం డి పాషామియా టీ కాలేష సోమవారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏప్రిల్ 1న ఏప్రిల్ ఫూల్ ఎలా వచ్చింది?

- ఏప్రిల్ ఫూల్ చరిత్రను ఒకసారి చూద్దాం
- నేడు ఏప్రిల్ ఫూల్ డే
- ఏప్రిల్ ఫూల్ అనేది ఎందుకు వచ్చింది?ఎలా వచ్చింది?
- 16వ శతాబ్దం నాటి చరిత్ర ఇది.




**తొర్రూరు ప్రతినిధి, మార్చి 31:** 16వ శతాబ్దంలో 1582 సంవత్సరంలో నూతన సంవత్సర వేడుకలు యూరప్ లో మార్చి 25 నుండి ఏప్రిల్ 1 తేదీ వరకు పది రోజుల పాటు జరుపుకునే వారు. న్యూ ఇయర్ వేడుకల ముగింపు సమయంలో ఒకరికొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకునేవారు. 1582 సంవత్సరంలో అప్పటి 9వ రాజు ఫ్రాన్సి చార్లెస్ సాంప్రదాయ క్యాలెండర్ను మార్చివేశారు. దానికి అనుగుణంగా జనవరి 1న న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. చార్లెస్ రాజు అనుమతిస్తే ప్రజలు ఏదైనా పాటించేవారు. ఈ విషయం దగ్గరి వారికి మాత్రమే తెలిసింది. దూరప్రాంతాలలో ఉన్న వారికి విషయం తెలవకపోవడంతో ఏప్రిల్ 1 తారీకున న్యూ ఇయర్ వేడుకలను వారు జరుపుకున్నారు. ఈ లోగా మరోసారి జనవరి ఒకటో తేదీ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునే సమయం ఆసన్నం కావడంతో తెలిసిన వారు మాత్రం జనవరి ఒకటో తేదీన న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొని తెలియని వారు మాత్రం పాత పద్ధతిలోనే వేడుకలు జరుపుకుంటూ ఉన్నారు. రాజు గారి ఆదేశాలను బేకాతరు చేసిన వారిని జనవరిలో నూతన వేడుకలు జరుపుకున్న వారు ఏప్రిల్ ఒకటిన వారు ఫూల్స్ అంటూ హేళన చేయటం మొదలుపెట్టారు. అంతటితో ఆగకుండా ఏప్రిల్ లో న్యూ ఇయర్ చేసుకునే వారికి చేపలను వెనుక భాగంలో కట్టి ఆట పట్టించేవారు. ఏప్రిల్ ఫిష్ అంటూ జోకులు వేసుకునే వాళ్ళు, కాలక్రమేణ ఏప్రిల్ ఫూల్ గా మారిపోయింది. అమెరికా బ్రిటన్ స్కాట్ ల్యాండ్ దేశాలతోపాటు ప్రపంచ దేశాలన్నీ ఏప్రిల్ ఫూల్ను పాటించడం మొదలుపెట్టాయి. ఏ దేశానికి అనుకూలంగా వారు జోకులను వేసుకుంటూ ఏప్రిల్ ఫూల్ సంబరాలు చేసుకుంటున్నారు. సరదాగా ఉన్నంతగా వరకు ఏమీ కాదు మితిమీరితే కష్టమ్.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నమస్కారం ...!



**తొర్రూరు ప్రతినిధి, మార్చి 31:**01/04/2025 రోజున గౌరవ పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి కార్యక్రమాల వివరాలు ఉదయం 10:00 గంటలకు పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు.ఉదయం 10:30 గంటలకు తొర్రురు మండలం లోని నాంచారి మదూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు.ఉదయం 11:00 గంటలకు రాయపర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 11:30 రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.మధ్యాహ్నం 02:00 గంటలకు పాలకుర్తి మండల లోని శాతపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు.మధ్యాహ్నం 03:00 గంటలకు కొడకండ్ల మండల లోని ఏడునుతాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు. సాయంత్రం 04:00 గంటలకు దేవరుప్పుల మండల లోని నిర్మలా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు.సాయంత్రం 04:30 గంటలకు దేవరుప్పుల మండలం లోని నిర్మలా గ్రామంలో తాళ్లపల్లి సత్తయ్య గారి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.

తెలంగాణ తెలుగు వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక

మంగళవారం,
01 ఏప్రిల్ 2025



# గందె సత్యానందం-ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**పరకాల, మార్చి 31:** పరకాల పట్టణంలోని గందె సీతారాములు, కంపెనీ యజమాని గందె సత్యానందం-ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో 'చలివేంద్రం" ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు-శిరీష దంపతులు మాట్లాడుతూ.. శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినమున సేవా దృక్పథంతో వేసవికాలంలో మండుటెండలో బాటసారిలకు వివిధ గ్రామాల నుంచి పరకాల లో పలు రకాల పనులకు విచ్చేసే రైతు సోదరులకు, ప్రజలకు దాహార్తిని తీర్చాలని దృక్పథంతో తన వంతు సహాయంగా ఉచిత చలి వేంద్రమును ప్రారంభించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ చలివేంద్రమును నిర్వహిస్తూ బాటసారిలకు చల్లని నీటిని అందిస్తున్నామని, పరకాల పరిసర గ్రామ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందచాహలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఇలాంటి ప్రజా సేవా కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మా కుటుంబం నుండి మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు.

# క్యాన్సర్ బాధిత చిన్నారికి రూ. 5 లక్షల ఎల్ఓసి అందజేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ, మార్చి 31:** అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, రెడ్డి కాలనీకి చెందిన ఎండి నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ, కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎల్ఓసి అనుమతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎంపీ డా.కడియం కావ్యకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలోను బాలుడి పరిస్థితిని చూసి చలించిన ఎంపీ డా.కడియం కావ్య కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

# మాజీ ఎంపిపి రాజుగారి రఘుని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, మార్చి 31:** ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన ధర్మసాగర్ మాజీ ఎంపిపి రాజుగారిరఘు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై అస్పత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవునూర్ లోని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అస్పత్రిలో చికిత్స అందించిన రిపోర్ట్స్ ను స్వయంగా పరిశీలించారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదిస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సత్తెమ్మ జాతరలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు









**హనుమకొండ, మార్చి 31:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామంలో నిర్వహిస్తున్న సత్తెమ్మ జాతరలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత సత్యమ్మ జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం సత్యమ్మ జాతరలో కాంగ్రెస్ పార్టీ తరపున ఏర్పాటుచేసిన ప్రభ బండ్లను డప్పు సప్పుల్ల కోలాటాల నడుమ ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మహిళా నాయకురాలు తొర్రి పద్మ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్ మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు లింగాల నరసింహ రెడ్డి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, మార్చి 31:** రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నరసింహ రెడ్డి ఇటీవల మృతి చెందడం తో.., ఈ విషయం తెలుసుకొని, సోమవారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇబ్రహీంపూర్ లోని వారి నివాసం లో నిర్వహించిన దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితుడైన నరసింహ రెడ్డి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్యే వెంటన స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# హలో బీసీ..చలో ఢిల్లీకి భారీగా తరలిన వెళ్లిన వరంగల్ బీసీ సంఘం నేతలు

- జెండా ఊపి బీసీ నేతలను కార్యోన్ముకుల్ని చేసి ఢిల్లీకి పంపిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరీ రవికృష్ణ గౌడ్



**హనుమకొండ, మార్చి 31 :** రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంలో బీసీ కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షనీయమని, ఆ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని, బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చి ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరు గర్జన చేపట్టడంతో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో 200 మంది బీసీ నేతలు ప్రత్యేక రైలులో ఢిల్లీకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమనికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ జెండ ఊపి బీసీ సంఘం నేతలను కార్యోన్ముకుల్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీలపై తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. అదేవిధంగా దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీల కులాలను లెక్కించమంటే బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీసీలపై వ్యతిరేకత ప్రదర్శిస్తుందని, కుక్కలను, నక్కలను, పిల్లులను లెక్కించే బిజెపి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. బీసీలపై బిజెపికి ఏమాత్రం ప్రేమ ఉన్న జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి పంపించిన విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, దూలం సిద్దయ్య, గుండగని వేణు, దేగల శ్రీనివాస్, జంపాల చంద్ర శేఖర్, వేముల మహేందర్, అరేగంటి నాగరాజు, కాసాగోని అశోక్, బంక సరళ, ప్రమోద, తెల్ల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్-ఉల్-పితర్(రంజాన్) కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**హనుమకొండ, మార్చి 31:** ఈద్-ఉల్-పితర్ (రంజాన్) పర్వదినం ను పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో సోమవారం పట్టణ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అన్వర్ ఆహ్వానం మేరకు ఈద్-ఉల్-పితర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలంగాణ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్-ఉల్-పితర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు,ప్రార్ధనలకు చివరి అంకమైన ఈద్-ఉల్-పితర్ సోదర భావం, సమానత్వం, సమైక్యతా భావం స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర, సోదరీమణులలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బొంపెల్లి దేవేందర్ రావు, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు మైస సురేష్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యం,జిల్లా నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,మహమ్మద్ ఆఫ్సర్,రుగ్వేద్ రెడ్డి,పోశాల వెంకన్న, తూల్ల రవి,పట్టణ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, పులి శ్రీను,కొండేటి బాలకృష్ణ,భీమా నాయక్, నాను నాయక్, నాంపెల్లి యాదగిరి, శ్రీపాద సతీష్, ఎండి అక్బర్, ఎస్.కె షబ్బీర్,పాక సుజాత, సునీత,విలాసారపు వెంకట్, ముంజ కృష్ణ,ఏలీయా, మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



**వరంగల్, మార్చి 31:** మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకోవాలని ప్రతి కుటుంబం లో ఆనందం వెల్లివిరియాలని బీసీ ముస్లిం ఐక్య చైతన్య వేదిక తెలంగాణ కన్వీనర్ ఖాదర్ మొయినుద్దీన్ ఒక ప్రకటనలో అన్నారు. ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్ ఈద్ ఆల్ ఫితర్ అంటే ప్రేమ,సంరక్షణ, కరుణ సర్వశక్తి మంతుని పట్ల కృతజ్ఞత చూపే పండుగ అని, చంద్రుడిని చూసిన తరువాత ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం లు ఈద్ ఆల్ ఫితర్ పండుగ జరుపుకుం టారని,ఇది పవిత్రరంజాన్ మాసం పండుగ సూచిస్తుందన్నారు.

# చత్తీస్ గడ్ ఎన్ కౌంటర్‌లో మహిళా మావోయిస్టు నాయకురాలి మృతి



**హనుమకొండ, మార్చి 31:** చత్తీస్ గడ్ లో సోమవారం ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించారు. ఎన్ కౌంటర్ మృతురాలి గుర్తింపు ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు. దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మహిళా మావోయిస్టు గా గుర్తింపు. దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. చైతుది వరంగల్ జిల్లా కడవెండి గ్రామం ఆమె 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు. మృతురాలి స్వస్థలం వరంగల్ జిల్లా కడ వెండి నివాసి. ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్య రాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తింపు. ఎల్.ఎల్.బి చదివిన చైతు 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు.

# ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పాక్స్ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి





**బయ్యారం,మార్చి 31:** బయ్యారం పాక్స్ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి బయ్యారం మండల ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో మైనారిటీల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామని తెలిపారు. మత సామరస్యం, లౌకికవాద పాలనతోనే శాంతి భద్రతలు నెలకొంటాయని చెప్పారు. అభివృద్ధికి సామాజిక ప్రశాంతత కీలకమని వెల్లడించారు.కాంగ్రెస్ విధానాలను కొనసాగిస్తు మరింత ప్రగతి సాదిస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తో పాటు ముస్లిం మత పెద్దలు షరీఫ్,మాజీ కోఆప్షన్ సభ్యులు బాబా, సుభాన్, సైదుబాబు,భాషా,కమల్,నాగుల్ మీరా,పాషా తదితర ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జై బాపు జై భీమ్జై సంవిదాన్ అభియాన్...

**కరీంనగర్ రూరల్,మార్చి31:** కరీంనగర్ నియోజకవర్గం చెర్లభూత్కూర్ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర షెడ్యూల్ కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,నియోజక వర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్,మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,మండల కోఆర్డినేటర్ మామిడి అనిల్ మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !




ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్ధం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్ధం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజలు పార్లమెంట్ చర్చలపై ఎంపిలను నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు.

# ఖచ్చితంగా మద్దతు ధరల అమలు

- **మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం**
- **రైతులను ఆదుకునేలా సహకార వ్యవస్థ**

**హైదరాబాద్,మార్చి31:** సహకార వ్యవస్థ రానురాను పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. ఎపిలో సహకార బ్యాంకులను గత ప్రభుత్వం దివాళా తీయించింది. అక్రమంగా డబ్బులను కొల్లగొట్టారు. ఇందులోదగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలుగా నిలిచాయి. సహకారరంగంపై నేతలు ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా సహకారపదవులు అనుభవించిన నేతలు ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సహకార సంఘాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతువిధానాలు రూపొందించడంలో ఇది పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రైతుబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భరోసా కలిగించాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగు తాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుభరోసా, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఏ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన పథకాలు సత్ఫలితాలు ఇవ్వాలి.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- **జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు**

**నిజామాబాద్,మార్చి31:** రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి .అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి, 4 డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ఏడాది పగటి ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు చేరుకొనే అవకాశం ఉంటుందని తెలిపింది. ఎండవేడిమికి మధ్యాహ్నం ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జనాలు జంకుతున్నారు. ఉదయం 7గంటల నుంచే ఎండ చురుకుమంటోంది. 11 గంటలు దాటితే ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితిలేదు. మధ్యాహ్నం మూడు గంటలవరకు రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇంట్లో ఉన్నా తీవ్ర ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. పగటి ఉష్ణో గ్రత పదిరోజులుగా 39నుంచి 40డిగ్రీలమధ్య నమోదుకా వడంతో నిప్పుల కొలిమిగా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్ర తలు పెరుగుతుండడంతో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతలపానియాల వైపు మొగ్గు చూపు తున్నారు. దీంతో శీతలపానియాల విక్రయాలు ఊపందు కుంటున్నాయి. ఆదిలాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చిన రంజన్లను విక్రయిస్తుండడంతో ప్రజలు కొనుగో లుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కూలర్లకు గిరాకీ పెరిగింది. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పగటిపూట అవసరమైతే తప్ప బయట తిరగొద్దు. శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దు. డీహైడ్రే షన్‌కు గురవకుండా మంచినీటిని అధికంగా తీసుకో వాలన్నారు. కాటన్ దుస్తులనే ధరించాలి. ఎండలో ప్రయాణిం చాల్సి వస్తే ముఖానికి రుమాలు కట్టుకోవాలి, టోపీలు, చలువ అద్దాలు, గొడుగు, హెల్మెట్ ధరించాలి. పంచదార, మజ్జిగ, నిమ్మరసం, ఉప్పుకలిపిన నీటిని తరుచూ తాగాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.



# సీసీ కెమెరాలతో నేరాల గుట్టురట్టు



- **కాలనీల్లో ఏర్పాటుకు ప్రోత్సాహం**

**హైదరాబాద్,మార్చి31:** శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పా టుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణ ంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. ఇటీవల అనేక నేరాల చిట్టాలను గుర్తించడంలో సిసి కెమెరాలు బాగు ఉపయోగ పడ్డాయి. అనేక క్రిమినల్ కేసులు సిసి కెమరాల దృశ్యాల ఆధారం గా ఛేదించారు. అందుకే జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమెరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయి. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ విశేషంగా కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

# వీల్‌చైర్‌లోనూ ద్రావిడ్ జట్టుకు సేవలు..



రాజస్థాన్ రాయల్స్ – చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు ముందు ఒక అద్భుతమైన దృశ్యం అభిమానులను ఆకర్షించింది. మ్యాచ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఓవల్‌కి వచ్చి పిచ్‌ను వీల్‌చైర్‌లోనే పరిశీలించారు. ఇది కేవలం ఫిజికల్ డిజబిలిటీ అయినా కూడా తన బాధ్యతను వదలకుండా చేసిన పని. ద్రావిడ్ ఈ సమర్పణతో మరోసారి "ద వాల్" అన్న తన పేరు సార్థకతను చూపించారు. ఒక స్థానిక మ్యాచ్‌లో గాయపడిన ద్రావిడ్, కాలికి గాయం అయినా కూడా తన పనిని విస్మరించలేదు. ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు బెంగళూరులో ఈ గాయం చోటు చేసుకుంది. అయితే, గువాహటిలో మ్యాచ్‌కు ముందు బర్సాపరా స్టేడియంలో జరిగిన దృశ్యం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వీల్‌చైర్‌లో ఆయన 22-యార్డు పిచ్‌కి వచ్చి దాన్ని పరిశీలించడం ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనను కమెంటేటర్ మంజ్రేకర్, అంబటి రాయుడు గమనించి ప్రసారంలోనే ఆసక్తిగా చర్చించారు. రాయుడు చేసిన వ్యాఖ్యలు, మంజ్రేకర్ మెచ్చుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ద్రావిడ్ తన కర్తవ్యాన్ని ఎంతగానో ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి రుజువైంది. అటు మ్యాచ్ ఫలితంలో రాజస్థాన్ రాయల్స్ ఆరు పరుగుల తేడాతో చెన్నైపై విజయాన్ని సాధించింది. నితీష్ రానా 81 పరుగులతో ఆకాశాన్ని తాకిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై తరపున ఓపెనింగ్‌లో రాచిన్ రవీంద్ర త్వరగా అవుట్ కావడంతోనే రన్‌చేస్‌పై ప్రభావం పడింది. చివరికి రాజస్థాన్ చేతిలో పరాజయం పాలైంది.

# రియాన్ పరాగ్‌కు ఫైన్

## • స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌కు స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధించారు. ఐపీఎల్ 2025లో స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైన రెండో కెప్టెన్ రియాన్ పరాగ్. అతని కంటే ముందు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా ఇదే కారణంతో జరిమానా ఎదుర్కొన్నాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఆ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ జట్ల కెప్టెన్‌లు చెల్లించాల్సిన మొత్తం ఇది. ఐపీఎల్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, స్లో ఓవర్ రేట్‌కు సంబంధించి రియాన్ పరాగ్ జట్టు చేసిన మొదటి తప్పు ఇది కాబట్టి, ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సెక్షన్ 2.22 ప్రకారం అతనికి రూ. 12 లక్షల జరిమానా విధించామని పేర్కొంది. రియాన్ పరాగ్ కంటే ముందు, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో అతను ఒక మ్యాచ్ నిషేధం తర్వాత తిరిగి వచ్చాడు. ఆ నిషేధం కూడా స్లో ఓవర్ రేట్ కారణంగానే విధించబడింది. వాస్తవానికి, ఒక సీజన్‌లో ఒక కెప్టెన్ మూడుసార్లు స్లో ఓవర్ రేట్‌కు పాల్పడితే, అతనికి ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు. రియాన్ పరాగ్ విషయానికొస్తే, చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతని కెప్టెన్సీ, బ్యాటింగ్ రెండూ అద్భుతంగా సాగాయి. ధోని కోసం అతను స్పిన్నర్ల ఓవర్లను ఆదా చేసిన విధానం, కెప్టెన్‌గా అతని ఆ నిర్ణయానికి మంచి ప్రశంసలు లభించాయి. అలాగే బ్యాటింగ్‌లో అతను 28 బంతుల్లో 37 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 6 పరుగుల దూరంలో ఆగిపోయింది. 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు మాత్రమే చేయగలిగింది. చివరి ఓవర్‌లో చెన్నై విజయానికి 19 పరుగులు అవసరం కాగా, ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ దానిని సమర్థవంతంగా అడ్డుకొని తన జట్టుకు విజయాన్ని అందించాడు.

# మాకు కూడా అవకాశం ఇవ్వాలి




## - ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై శార్దూల్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్?లో భారీ స్కోర్లు నమోదవ్వడంపై లఖ్?నవూ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్యాటింగ్?కు అనుకూలించే పిచ్?లు, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్? వంటివి ఐపీఎల్? నుంచి తీసేయాలని బీసీసీఐని విజ్ఞప్తి చేశాడు. ఐపీఎల్?లో బ్యాటర్లతో పాటు బౌలర్లకు న్యాయమైన, సమానమైన అవకాలను కల్పించాలని కోరాడు. బీసీసీఐ ఏకపక్ష పోటీలకు దూరంగా ఉండాలని అభిప్రాయపడ్డాడు. 'ఐపీఎల్?లో బ్యాటర్లతో పాటు బౌలర్లకు న్యాయమైన అవకాశం ఇవ్వాలి. ఇది నా ఒక్కడి అభిప్రాయం కాదు. బౌలర్లందరూ ఇదే కోరుకుంటున్నారు. బౌలర్లలో చాలా మంది ఇదే విషయంపై బహిరంగంగా మాట్లాడకపోవచ్చు. పిచ్ పరిస్థితుల గురించి మీడియా ముందు మాట్లాడటానికి లేదా ఇంటర్వ్యూలు ఇవ్వడానికి వారికి అవకాశం లభించకపోవచ్చు' 'బౌలర్లు అడుగుతోంది ఆటలో సమానత్వం. సమతూకంగా ఉండేటట్లు పిచ్ సిద్ధం చేయడమే. బ్యాటర్లు వచ్చి బౌలర్లను ఊతికి ఆరేస్తున్నారు. గేమ్ ఏకపక్షంగా ఉండకూడదు. హై స్కోరింగ్ పిచ్?లు, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వంటివి ఐపీఎల్ ఎంటైర్టైన్ మెంట్ ఫ్యాక్టర్ కావొచ్చు. కానీ వీటిని తొలగించాలి. బౌలర్లకు సమానమైన, న్యాయమైన అవకాశాలు ఇవ్వాలి' అని శార్దూల్ వ్యాఖ్యానించాడు.అలాగే హై స్కోరింగ్ మ్యాచ్?లు బ్యాటింగ్ అనుకూల పిచ్?ల ఫలితమని అన్నాడు. 'ఇంపాక్ట్ రూల్ ప్రకారం చాలా మంది బ్యాటర్?నే ఆడిస్తున్నారు. ముఖ్యంగా ఛేజింగ్ చేస్తున్నప్పుడు అలానే చేస్తున్నారు. మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడూ అంతే. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఒక వినోద అంశం. దీని వల్ల మ్యాచ్ స్వరూపాలే మారిపోతున్నాయి. ఐపీఎల్?లో జట్లు 250 స్కోరు చేయడానికి ఇంపాక్ట్ రూల్ ఒక్కటే కారణం కాదు. బ్యాటింగ్ అనుకూల పిచ్?లు కూడా' అని శార్దూల్ అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 18 మెగా వేలంలో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను మొదట ఏ జట్టూ కొనుగోలు చేయలేదు. అయితే పేసర్ మొహిసిన్ ఖాన్?కు గాయం కావడం వల్ల లఖ్‌నవూ ఈ ఆటగాడిని రూ.2 కోట్లకు దక్కించుకుంది. అనుకోకుండా ఈసారి వచ్చిన శార్దూల్ అంతే అనూహ్యంగా రాణిస్తున్నాడు. దిల్లీపై తొలి మ్యాచ్?లో రెండు వికెట్లు పడగొట్టిన అతడు, తర్వాత సన్ రైజర్స్ తో పోరులో ఐపీఎల్ కెరీర్‌లోనే ఉత్తమ ప్రదర్శన (4/34) చేశాడు. రెండు మ్యాచ్?ల్లో ఆరు వికెట్లు పడగొట్టాడు.



# ఆటతీరు మార్చకుండా నిలకడగా ఆడండి

## ఆటగాళ్లకు హెడ్ కోచ్ డేనియల్ వెటోరి సూచన

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభాన్ని అద్భుత విజయంతో మొదలుపెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ తర్వాత రెండు పరాజయాలను ఎదుర్కొంది. రాజస్తాన్ రాయల్స్‌పై ఏకంగా 286 పరుగులు చేసిన సన్‌రైజర్స్ , ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నప్పటికీ, అనంతర మ్యాచుల్లో అదే ధోరణిలో రాణించలేకపోయింది. అయినా, జట్టుకు ముఖ్యంగా బ్యాటింగ్‌ను దూకుడుగా కొనసాగించడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని హెడ్ కోచ్ డేనియల్ వెటోరి స్పష్టం చేశాడు. ఇప్పటివరకు రెండు పరాజయాలు ఎదురైనా, సీజన్ ప్రారంభ దశలో ఇలాంటివి జరిగేవే అని వెట్టోరి చెప్పాడు. ఆటగాళ్లు తమ కంబినేషన్లను అర్థం చేసుకుంటున్న సమయంలో చిన్నచిన్న పరాజయాలు సహజమని అభిప్రాయపడ్డాడు. ఒక పెద్ద వేలానికి తర్వాత వచ్చే మొదటి ఏడాది కావడంతో జట్లు ఇంకా సమన్వయాన్ని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తన మాటలలో, 'ఒక విజయం మేము సాధించలేనిది కాదు. ప్రదర్శన చేయడమే మాకు ప్రధాన అవస^రం. మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన తర్వా మేము అదే స్టైల్‌ను కొనసాగించాలని భావిస్తున్నాం. కానీ దాన్ని స్థిరంగా చేయ గలమా? అనేది మాకు మిగిలిన సవాల్' అని అతను తేల్చి చెప్పాడు.



# పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఆర్సీబీ



గౌహతిలోని బర్సపర క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ 2025లో జరిగిన 11వ మ్యాచ్‌లో ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఓటమిపాలైంది. ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్ 6 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎడిషన్‌లో రాజస్థాన్ రాయల్స్ తొలి విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని చెన్నై జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో ఓటమి చెందడాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖపట్నంలో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ పై 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా రెండవ విజయాన్ని నమోదు చేసింది. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ తమ తొలి మ్యాచ్‌లో నెగ్గింది. ఆపై వరుస రెండు మ్యాచ్‌లలో సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా రెండో మ్యాచ్ ఓడిపోయింది. ఆదివారం మ్యాచ్‌ల తరువాత చూస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. 4 పాయింట్లు 2.266 రన్‌రేటుతో ఆర్సీబీ టాప్‌లో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గినా 1.32 రన్ రేటుతో రెండో స్థానంలో ఉంది. లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ వరుసగా 3, 4, 5 స్థానాల్లో ఉన్నాయి. టాప్ 5 జట్లలో ఐపీఎల్ నెగ్గిన జట్టు గుజరాత్ మాత్రమే ఉంది. మూడు ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన కోల్ కతా జట్టు 2 మ్యాచ్ లలో ఒకటి నెగ్గి, ఒకటి ఓడింది. -0.308 రన్ రేటు ఉన్నా 6వ స్థానంలో నిలిచింది. 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన చెన్నై సూపర్ కింగ్స్ 3 మ్యాచ్ లలో ఒకటి నెగ్గి, రెండు మ్యాచ్ లలో ఓడిపోయింది. -0.771 రన్ రేటుతో 7వ స్థానంలో నిలిచింది. ఒక ఐపీఎల్ ట్రోఫీ సాధించిన సన్ రైజర్స్ హైదరాబాద్ 3 మ్యాచ్ లలో ఒకటి నెగ్గగా, రెండు మ్యాచ్ లలో ఓడింది. -0.871 రన్ రేటుతో 8వ స్థానంలో ఉంది. తొలి ఐపీఎల్ విన్నర్ రాజస్థాన్ రాయల్స్ మూడు మ్యాచ్ లాడి ఒకదాంట్లో నెగ్గి, రెండింట్లో ఓడిపోయింది. -1.112 రన్ రేటుతో 9వ స్థానానికి పడిపోయింది. 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. ఆడిన రెండు మ్యాచ్ లలోనూ ఓడిపోయింది. -1.163 రన్ రేటుతో అట్టడుగున నిలిచింది.



# ధోనీ నిలకడలా ఆడలేకపోతున్నాడు

## - ధోనీపై పరోక్ష వ్యాఖ్యలు చేసిన భజ్జీ!

ఐపీఎల్ 2025 సీజన్ లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ పై చెన్నై సూపర్ కింగ్స్ 9 పరుగుల తేడాతో ఓడిపోయింది. రాజస్థాన్ విధించిన 183 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై 176 రన్స్ కే పరిమితమైంది. సీఎస్కే స్టార్ బ్యాటర్ ఎంఎస్ ధోనీ ఏడో స్థానంలో బ్యాటింగ్ వచ్చి 11 బంతుల్లో 16 పరుగులు బాదాడు. అయినప్పటికీ జట్టును విజయపథంలో నడిపించలేకపోయాడు. ఈ క్రమంలో ధోనీ నిలకడ, స్థిరత్వంపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "సీఎస్కే బ్యాటర్ ఎంఎస్ ధోనీని మనం నిందించలేము. చెన్నై బ్యాటర్లను కట్టడి చేసిన ఘనత రాజస్థాన్ రాయల్స్ బౌలర్లకే దక్కుతుంది. ధోని, జడేజా గతంలో ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచ్ లను గెలిపించారు. కానీ ఈసారి అలా చేయలేకపోయారు. ఎంఎస్ ధోనీ గతంలోలాగా ఆడలేకపోతున్నాడు. అతడి స్థిరత్వం ప్రశ్నార్థకమవుతోంది. జడేజా లాంటి ప్లేయర్ ఆఖరి వరకు ఉండి జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. ధోని, జడేజా క్రీజులో ఉన్నా రాజస్థాన్ బౌలర్లు ఏం ఇబ్బందిపడలేదు. వారి పనివారు చేశారు." అని భజ్జీ వ్యాఖ్యానించాడు. ఆదివారం రాజస్థాన్ తో చెన్నై తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ చెన్నై 183 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. లక్ష్య ఛేదనలో చెన్నై మొదటి నుంచే తడబడింది. టార్గెట్ మరీ పెద్దదేమీ కాకపోయినా, రచిన్ రవీంద్ర తొలి ఓవర్లోనే ఔట్ కావడం వల్ల సీఎస్కే ఛేదన కష్టంగా మారింది. పరుగులు అంత ఈజీగా రాలేదు. రాహుల్ త్రిపాఠి (23) కొన్ని షాట్లతో మెరిపించాడు. శివమ్ దూబె (18) ఫర్వాలేదనిపించాడు. విజయ్ శంకర్ (9) నిరాశపర్చాడు. ఈ క్రమంలో కెప్టెన్ రుతురాజ్ (63) చెన్నైను ఆదుకున్నాడు. జడేజాతో కలిసి మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కానీ సాధించాల్సిన రన్ రేట్ భారీగా పెరిగిపోయింది. హసరంగ బౌలింగ్ లో ఓ సిక్సర్ బాదిన తర్వాత బంతికే పెవిలియన్ కు చేరాడు. దీంతో సీఎస్కే పై ఒత్తిడి పెరిగిపోయింది. అనంతరం క్రీజులో ఉన్న ధోని, జడేజా వేగంగా ఆడలేకపోవడం వల్ల ఆఖరి రెండు ఓవర్లలో చెన్నై 39 పరుగులు చేయాల్సి వచ్చింది. తుషార్ వేసిన 19వ ఓవర్లో ధోని ఫోర్, సిక్స్- జడేజా ఓ సిక్సర్ కొట్టడం వల్ల మ్యాచ్ క్లోజ్ గా వచ్చింది. కానీ చివరి ఓవర్లో సందీప్ శర్మ అద్భుతంగా బౌలింగ్ వేశాడు. ధోనీని అవుట్ చేయడం వల్ల చెన్నై ఓటమి దాదాపు ఖరారైపోయింది. జడేజా ఆఖరి వరకు ఉన్నా జట్టుకు విజయాన్ని అందించలేకపో యాడు. 22 బంతుల్లో 32 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు.





# బ్లాక్ శ్యారీలో మెరిసిపోతున్న కీర్తిసురేష్

అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందు కొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచు కుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన పూజా హెగ్డే



బ్యూటీ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒక లైలా కోసం అంటూ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు ముకుంద సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఆ సినిమాలో గోపిక పాత్రలో నటించి, తన అందంతో టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ఏర్పరుచుకుంది. ఇక ముకుంద మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోల సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ నే షేక్ చేసింది ఈ చిన్నది. కానీ ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో పూజా క్రేజ్ తగ్గింది తెలుగులో, దీంతో బాలీవుడ్ , కోలీవుడ్ చెక్కేసి అక్కడ వరస సినిమాలతో బీజీ అయ్యింది. కొన్ని రోజుల పాటు చాలా సైలెంట్ అయిపోయిన ఈ బ్యూటీ ఇప్పుడిప్పుడే ఆఫర్స్ అందుకుంటుంది. ఓవైపు సినిమాలు, మరోవైపు స్పెషల్ సాంగ్స్ అంటూ బిజీ అయిపోయింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేసే ఈ చిన్నది తాజాగా, పొట్టి గౌన్ లో తన అందాలతో రెచ్చిపోయింది. షార్ట్ గౌన్ ధరించి, ముద్దులతో రెచ్చిపోయింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# తెలుగుదనం ఉట్టిపడుతున్న అనన్యనాగళ్ల



అందాల ముద్దుగుమ్మ అనన్యనాగళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీకి చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో వరసగా వెబ్ సిరీస్ లు, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ సమయం దొరికినప్పుడల్లా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫ్యాన్స్ తో చిట్ చాట్ చేస్తుంటుంది. అంతే కాకుండా వరస ఫొటో షూట్స్ చేస్తూ.. కుర్రకారును తన వైపుకు లాక్కుంటుంది. ఇక తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో ట్రెడిషనల్ లుక్ లో ఉన్న ఫొటోలు షేర్ చేసింది. ఉగాది పండుగ సందర్భంగా లంగావోణీలో అందంగా తయారైంది ఈ తెలుగు పిల్ల. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్, అనన్యను చూస్తే తెలుగు అందం ఉట్టిపడుతుంది. పరికిణిలో ఎంత ముద్దుగుందో అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.

# మోనాలిసా సినిమా డైరెక్టర్ అరెస్టు..?



మహా కుంభమేళాలో పూసలు, రుద్రక్ష మాలలు అమ్మి సోషల్ మీడియాలో వైరల్ అయిన నిరుపేద అమ్మాయి మోనాలిసాకు సినిమా ఆఫర్ ఇచ్చిన దర్శకుడు సనోజ్ మిశ్రా అరెస్ట్ అయినట్లు తెలుస్తోంది. అత్యాచారం కేసులో ఢిల్లీ పోలీసులు అతడిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే అతడి బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిందని.. దీంతో పోలీసులు సనోజ్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఝాన్సీకి చెందిన ఒక యువతిని సినిమాలో పాత్ర ఇప్పిస్తానని ప్రలోభపెట్టాడని దర్శకుడు సనోజ్ పై ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత సదరు అమ్మాయిని శారీరకంగా వేధించారని.. ఆమెను బెదిరింపులకు గురి చేస్తూ లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం 2020లో టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సనోజ్ మిశ్రాను కలిశానని..సినిమాలో అవకాశం ఇస్తానని చెప్పి ఎక్కువగా ఫోన్స్ చేసేవాడని.. ఆపై దర్శకుడు 17 జూన్ 2021న తనకు కాల్ చేసి ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు చెప్పాడని.. తనను కలవడానికి రావాలని.. లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడని బాధితురాలు పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. మరుసటి రోజు జూన్ 18, 2021న దర్శకుడు మళ్లీ ఫోన్ చేసి రైల్వే స్టేషన్‌కు రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారని.. చేసేది లేక రైల్వే స్టేషన్ కు వెళ్తే.. తనను రిసార్ట్‌కు తీసుకెళ్లాడని.. ఆ పై మత్తు మందు ఇచ్చి తనపై దాడికి పాల్పడ్డాడని.. ఆపై అసభ్యకరమైన ఫోటోస్, వీడియోస్ తీసి బెదిరించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అనేకసార్లు దాడికి పాల్పడ్డారని.. సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తానని చెప్పడంతో ముంబై వచ్చి అతడితోనే జీవించడం ప్రారంభించానని చాలాసార్లు తనను కొట్టారని తెలిపింది. 2025 ఫిబ్రవరిలో తనను విడిచి పెట్టాడని.. ఫిర్యాదు చేస్తే తన అసభ్యకరమైన పోటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. ఇదిలా ఉంటే సనోజ్ మిశ్రా కుంభమేళా మోనాలిసాకు ది డైరీ ఆఫ్ మణిపూర్ సినిమాలోని ఓ పాత్రకు ఆమెను ఎంపిక చేసుకున్నాడు.

# నా కొడును బలిపశువును బలిచేయొద్దు



## ● స్టార్‌హీరో తల్లి ఆవేదన

ప్రస్తుతం మలయాళ సినిమాలు అన్ని భాషలలో సత్తా చాటుతున్న విషయం తెలిసిందే. మలయాళ సినిమాలు ఓటీటీలో తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నాయి. అయితే ఈ సినిమాలని పలు వివాదాలు కూడా చుట్టు ముడుతున్నాయి. అయితే మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ డైరెక్షన్లో తెరకెక్కిన 'ఎల్2: ఎంపురాన్' మూవీపై వివాదాలు చుట్టుముడుతున్నాయి. మార్చి 27న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా రెండ్రోజుల్లోనే రూ.100కోట్ల కలెక్ట్ చేసి మరోసారి మలయాళ మూవీ క్రేజ్ ఏంటో నిరూపించింది. అయితే ఈ చిత్రంలో హిందువులను కించపరిచేలా సన్నివేశాలు ఉన్నాయంటూ ఆర్‌ఎస్‌ఎస్ సహా పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై ఇప్పటికే హీరో మోహన్‌లాల్ క్షమాపణలు చెప్పారు. తాజాగా దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తల్లి, నటి మల్లిక ఈ వివాదంపై స్పందించారు. తన కుమారుడు ఎవరినీ మోసం చేయలేదని.. కావాలనే అతడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారంటూ మల్లిక మండిపడ్డారు.తెర వెనక ఏం జరిగిందో నాకు తెలుసు. నా బిడ్డని అన్యాయంగా నిందిస్తున్నారు. మోహన్‌లాల్, చిత్ర నిర్మాతలు ఎవరూ తమను పృథ్వీరాజ్ మోసం చేశాడని చెప్పలేదు. ఇప్పుడు ఆయనకు, నిర్మాతలకు తెలియకుండా కొందరు నా కుమారుడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారు అని రాసుకొచ్చారు. మోహన్‌లాల్‌కు తెలియకుండా ఇందులో కొన్ని సన్నివేశాలు జోడించారంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదు. ఆయన కూడా సినిమాను చూశారు. నా కుమారుడు ఎప్పుడూ ఎవరి వ్యక్తిగత నమ్మకాలను వ్యతిరేకించలేదు.' అని మల్లిక ప్రశ్నించారు. పృథ్వీరాజ్ మోసం చేశాడని మోహన్‌లాల్ గానీ, చిత్ర నిర్మాతలు గానీ ఎవరూ చెప్పనప్పుడు బయటికి వారికి ఏం సంబంధం. మోహన్‌లాల్ నాకు ఎప్పటినుంచో తెలుసు. నాకు తమ్ముడులాంటి వారు. ఎన్నో సందర్భాల్లో పృథ్వీరాజ్‌ని ప్రోత్సహించాడు. ఇప్పుడు మోహన్‌లాల్‌కు, నిర్మాతలకు తెలియకుండా నా కొడుకును బలిపశువును చేయాలని కొందరు చూస్తున్నారు' అన్నారు మల్లిక. ఇక మోహన్ లాల్ కూడా ఈ వివాదంపై స్పందిస్తూ క్షమాపణలు తెలియజేశారు. 'ఎంపురాన్' చిత్రంలోని కొన్ని రాజకీయ, సామాజిక ఇతివృత్తాలు చాలా మందికి తీవ్ర బాధను కలిగించాయని తెలిసింది. నా సినిమాల్లో ఏ రాజకీయ ఉద్యమం, భావజాలం లేదా మతపరమైన సమూహం పట్ల ద్వేషం ఉండకుండా చూసుకోవడం ఒక నటుడిగా నా కర్తవ్యం. అలాంటి అంశాలను సినిమా నుండి ఖచ్చితంగా తొలగించాలని మేము కలిసి నిర్ణయించుకున్నాము. మీ ప్రేమ, నమ్మకమే నా బలం" అని మోహన్ లాల్ రాసుకొచ్చారు.

# నిరాశపర్చిన రష్మిక సికిందర్

స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్నా కెరీర్ అప్రతిహతంగా సాగిపోతోంది. వరుస విజయాలతో ముందుకు పోతున్న రశ్మిక కు ఆ మధ్య వచ్చిన 'గుడ్ బై', 'మిషన్ మజ్ను' వంటి సినిమాలు నిరాశకు గురి చేశాయి. అయితే.. 2023 చివరిలో వచ్చిన రణబీర్ కపూర్ 'యానిమల్'తో మళ్ళీ ఒక్కసారిగా రశ్మిక మందణ్ణ కెరీర్ ఊపందుకుంది. ఆ తర్వాత యేడాది 2024 డిసెంబర్ లో వచ్చిన 'పుష్ప -2' ఆ యేడాది అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన మూవీగా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఛావా' సినిమా జాతీయ స్థాయిలో రశ్మిక మందణ్ణకు ప్రేక్షకులు నీరాజనాలు పట్టేలా చేసింది. ఆ రకంగా రశ్మిక హ్యాట్రిక్ ను సాధించింది. బట్... ఈద్ కానుకగా ఆదివారం విడుదలైన సల్మాన్ ఖాన్ మూవీ 'సికందర్' (%ూఱఅఞ్ఱఅఞ్ఱతీ%) ఆమెను తీవ్ర నిరాశకు గురి చేసింది. తమిళ దర్శకుడు ఎ. ఆర్. మురుగదాస్ తెరకెక్కించిన ఈ సినిమా రెగ్యులర్ ఫిల్మ్ గోయర్స్ ను మాత్రమే కాదు సల్మాన్ ఖాన్ అభిమానులనూ మెప్పించలేకపోయింది. ఈద్ కానుకగా వచ్చిన సల్మాన్ ఖాన్ గత చిత్రాల స్థాయి ఓపెనింగ్ కూడా 'సికందర్' కు దక్కలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొదటి నుండి ఎందుకో 'సికందర్'కు పెద్దంత బజ్ క్రియేట్ కాలేదు. దానికి తగ్గట్టుగానే సినిమా ఓపెనింగ్స్ కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. ఈ మధ్య కాలంలో సల్మాన్ ఖాన్ మూవీకి ఇంత తక్కువ ఓపెనింగ్స్ రావడం ఇదే అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నారు. సల్లూభాయ్ గత చిత్రాలు "బజరంగీ భాయీ జాన్, కిక్, దబాంగ్, టైగర్ జిందా హై, సుల్తాన్, భరత్, ప్రేమ్ రతన్ ధన్ పాయో, ఏక్ థా టైగర్, టైగర్ -3" చిత్రాలకు ఇంతకంటే మంచి ఓపెనింగ్స్ వచ్చాయంటున్నారు. సల్మాన్ తోటి హీరోలు చాలామంది ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్ లో చేరితే సల్మాన్ మాత్రం ఆ విషయంలో వెనకబడి పోయారంటున్నారు. షారుఖ్ ఖాన్ 'పఠాన్, జవాన్' చిత్రాలతోనూ, రణబీర్ కపూర్ 'యానిమల్'తోనూ, సన్నీ డియోల్ 'గద్దర్ -2'తో, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంతో రూ. 500 కోట్ల మైలురాయిని దాటేశారు. చివరకు గత యేడాది వచ్చిన హారర్ మూవీ 'స్త్రీ -2' సైతం రూ. 500 కోట్ల కబ్ లో చేరిపోయింది. కానీ సల్మాన్ ఇంకా ఆ మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేకపోతున్నారు. విశేషం ఏమంటే రశ్మిక మందణ్ణ ఇప్పటికే ఆ మైలురాయిని మూడు చిత్రాలతో దాటేసింది. ఆమె నటించిన 'యానిమల్, పుష్ప -2, ఛావా' లు రూ. 500 కోట్ల కబ్ల్ లో చోటు సంపాదించుకున్నాయి. కానీ ఇప్పుడీ 'సికందర్' మాత్రం రూ. 500 కోట్ల గ్రాస్ ను దాటడం కష్టమనే అంటున్నారు. ఆదివారంతో పోల్చితే... సోమవారం ఈద్ పండగ సెలవు కాబట్టి కొంత కలెక్షన్స్ పెరిగే ఛాన్స్ లేకపోలేదు. అయితే పులి మీద పుట్రలా ఇప్పటికే ఈ సినిమా ఆన్ లైన్ లో పైరసీ అయి చక్కర్లు కొడుతోందని బాలీవుడ్ వర్గాలు మొత్తుకుంటున్నాయి.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656